THE ANDHRA PATRIKA MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథ మాల
పోస్టు బాక్సు 212, మద రాసు 1

ఆంధ్రపత్రిక

320618

శ్రీ మధ్వ గమద్గీత
గ్రంథకర్త
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No M. 1118 సంపుటం 38. సంచిక 219 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO ఆదివారం 12-11-1951 వెల 1 అణా, హోలీ 0-1-2.

కాశ్మీర్ సమస్యపై తీర్పుగ్రహింపరాయబారులకు కొత్త అవకాశం

విజయవాడ అనకట్టకు మైలు దిగువన కృష్ణానదిపై రోడ్డువంతెన నిర్మాణం

భారత ప్రభుత్వానికి కన్సల్టింగ్ ఇంజనీరు శిఫార్సు?

విజయవాడ, నవంబరు 10 కృష్ణఅనకట్టకు 1 మైలు 2 పర్లాంగుల దిగువన రోడ్డు బ్రిడ్జికట్టటానికి వీలుగా ఉన్నదని, భారత ప్రభుత్వం ఇక్కడికు నవంబరు 7-వ తేదీన పంపిన రోడ్లకన్సల్టింగ్ ఇంజనీర్ శ్రీ మాత్రాణి సిఫారసుచేయ సంకల్పించినట్లు తెలుస్తోంది. దీని నిర్మాణానికి దాదాపు రూ 78 లక్షలు అవుతుందని, నిర్మాణానికి చాలా ప్రాముఖ్యత ఇవ్వాలని వీరు భారత ప్రభుత్వానికి నివేదించనున్నారని కూడా తెలియవస్తోంది.

కన్సల్టింగ ఇంజనీర్‌తో, మదరాసు ప్రభుత్వపు రహదార్ల ఛీఫ్ ఇంజనీర్ శ్రీ కె. కె. నంబియార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ యం యార్. కామత్, వంతెనల ఇంజనీర్ శ్రీ ఆర్ రామమోహనరావు, కృష్ణా డివిజన్లో ఇంజనీర్ శ్రీ యార్. టి జానప్రకాశం, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీ టి. వెంకటేశ్వర్లు ఉన్నారు. తర్వాతి వీరంతా మునగాలదాకా వెళ్ళి విజయవాడ హైదరాబాదు రోడ్‌ను పరీక్షించివచ్చారు శ్రీ మాత్రాణి ఆలమూరు, ఖండవల్లికివెళ్ళి గోదావరి రోడ్ వంతెనల నిర్మాణాల్ని తనిఖీ చేసివచ్చారు.

ఆంధ్ర దేశంలో, నిరభ్యంతరంగా రోడ్లపైప్రయాణం చేయటానికి కృష్ణానదిఒక్కటే అడ్డుపడ్డాయి. అటు గోదావరి రోడ్డు వంతెన, యిటు పెన్నా రోడ్డు వంతెన నిర్మాణంలో ఉన్నప్పటికీ, కృష్ణారోడ్డు వంతెన పూర్తికానిదే నిరాటంకమైన మార్గం ఏర్పడినట్లు కాదు. కృష్ణారోడ్డు వంతెన నిర్మింపబడనిదే, పై రెండు వంతెనల ఉపయోగం పూర్తిగా అనుభవంలోకిరాదు—వ్యాపారం సాఫీగా జరగదు.

హైదరాబాద్ విజయవాడరోడ్డు

ప్రస్తుతం హైదరాబాదునుంచి విజయవాడవరకు మాత్రమే రోడ్డు కేంద్ర ప్రభుత్వ నిర్వహణక్రింద ఉంది. ఇదే రోడ్డు బందరుదాకా పోతుంది. కాని విజయవాడనుంచి బందరువరకు రోడ్డు జిల్లాబోర్డు నిర్వహణక్రింద ఉంది. బందరు రేవు పట్టణం కాబట్టి, పైగా ఈ రోడ్డుపై పెద్ద వ్యాపారాన్ని సాగిస్తున్న వుయ్యూరు పంచదార ఫ్యాక్టరీ ఉన్నది కాబట్టి, ఈ రోడ్డు సు హైదరాబాదు బందరుదాకా భారత ప్రభుత్వమే నిర్వహించటం చాలా ముఖ్యమనికూడా ఇదే సందర్భంలో ఇంజనీర్లు భావించారట.

రంగూన్‌లో బొక్కెన నీళ్లు రూపాయిన్నర

—(o)—

సప్లయిని విప్లవకారులు ఛేదించిన ఫలితం

రంగూన్, నవంబర్ 10 ఆరు రోజుల కిందట విప్లవకారులు రంగూన్ నగరపు నీటి సప్లయిని ఛేదించినందువల్ల నగరంలో నీటి కరువు అంతకంతకూ దుర్భరమై పోతున్నది ఈవేళ బొక్కెట్ నీరు రూపాయిన్నర అమ్ముతున్నది మేడలపై అంతస్తుల్లో ఉండేవాళ్ళు ఇంకా ఎక్కువ ఇవ్వవలసి వస్తున్నది

నీళ్లు మోసేవాళ్లు నగరానికి దగ్గర్లోఉన్న నదుల్లో నీళ్ళను తెచ్చి ముమ్మరంగా వ్యాపారం సాగిస్తున్నారు. నీళ్ళను కాగబెట్టకుండా తాగవద్దని అధికారులు హెచ్చరిక చేస్తున్నారు

సప్లయి రెండు రోజుల్లో సరి కావచ్చునని భావించబడుతున్నది.

మధ్యప్రాచ్య రాజ్యాలకు కట్టుదిట్టమైన రక్షణ

తమ లక్ష్యాలను వివరిస్తూ బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా టర్కీ ప్రభుత్వాల ప్రకటన

పారిస్, నవంబరు 10 · "మధ్యప్రాచ్యానికి కట్టుదిట్టమైన రక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయటం అన్నది స్వతంత్రరాజ్యాల శ్రేయస్సుకూ, వాటి ఆత్మరక్షణకూ అత్యవసరం. ఇందులో ఆసక్తి వహించివున్న వివిధరాజ్యాలూ పరస్పరసహకారంతో తగిన సన్నాహాలు చేయగల్గి నప్పుడే ఈ ప్రాంతాన్ని దురాక్రమణ నుండి రక్షించడం సాధ్యం అవుతుంది" అని ఫ్రాన్సు, బ్రిటన్, అమెరికా, టర్కీ ప్రభుత్వాలు ఈ వేళ సంయుక్తంగా ఒక ప్రకటన చేసినవి.

"మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయటంవల్ల ఆ ప్రాంతం కేవలం మిలిటరీ దృష్టియేకాదు. ఆర్థికంగానూ సాంఘికంగానూ కూడా లాభపడుతున్నది ఈ రక్షణవ్యవస్థను నిర్వహించటానికి సైనికోపకరణలు మధ్యప్రాచ్యంలోని అన్ని దేశాలమధ్య నున్నే ఆంతరంగిక వివాదాలలో వేటిలోను జోక్యం కల్పించుకోరు. ఈ విషయమై 1950 మేలో బ్రిటన్ ఫ్రాన్సు అమెరికా ప్రభుత్వాలు చేసిన ప్రకటన అప్పటికీ ఇప్పటికీ కేకాదు ఎప్పటికీ వర్తిస్తుంది" మధ్యప్రాచ్య దేశాల స్వాతంత్ర్యానికి భంగం కలించాలనిగాని ఆరబ్ రాజ్యాలకు ఇజ్రేల్‌కూ మధ్యనున్న వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవాలనిగాని తమ అభిప్రాయం ఎంతమాత్రం కాదని ఈ ప్రకటనలో స్పష్టం చేయబడింది. మధ్య ప్రాచ్యదేశాలకు కావలసిన ఆయుధ సామగ్రిని యావత్తూ సప్లయి చేయడానికి సాధ్యమైనంత మేరకు కృషి చేయగలమనికూడా ఆ రాజ్యాలు హామీ ఇచ్చాయి.

సమష్టి సర్వసేనాని తన అధీనం క్రింద వుండే ఏ దేశం తలూకు పైన్యాలనైనా మరోదేశానికి పంపించేటప్పుడు, ఆ ఉభయదేశాలతోను సంప్రదించి వాటి అనుమతిని పొంది ఆ తర్వాతే ఆ పని చేస్తాడుగాని స్వతంత్రంగా చెయ్యడు. యుద్ధం రాకముందే తమ సైన్యాలను ఆయావసరం చెయ్యాలనే నిర్బంధం లేదు. అని కూడా ఈ ప్రకటన విశదం చేస్తున్నది. మధ్య ప్రాచ్యంలోని వివిధ దేశాలూ ఈప్రాంత సమష్టి రక్షణ కార్యాలయంతో దేనికది విడివిడిగా సమాన ప్రాయాలతో సంబంధాలు ఏర్పాటు చేసుకొంటాయి. ఈ సమష్టి రక్షణ కార్యాలయం మధ్యప్రాచ్య దేశాలకూ, మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థలో పాల్గొనని పరదేశాలకూ అనుసంధానగా వుంటుంది."

సూయజ్ గవర్నరు నిషేధాజ్ఞ

కైరో, నవంబరు 10 : ఈజిప్టు ప్రతిఘటనోద్యమ సందర్భంలో వచ్చే మంగళవారం, బుధవారము సూయజ్ కాలువ ప్రాంతంలో ఎట్టి ప్రదర్శనలు జరుపకూడదని సూయజ్ ప్రాంతపు ఈజిప్షియన్ గవర్నరు అబ్దుల్ హాదీఘజలీ ఈరోజున ఉత్తర్వుచేశారు ఈ నిషేధం అమలుపరచడానికి అవసరమైతే బలం ప్రయోగించడానికి సంసిద్ధంగా ఉన్నట్లు ఆయన స్పష్టపరిచారు. ఆ రెండురోజులు సూయజ్ కాలువ ప్రాంతంలోని విద్యాలయాలన్నీ మూసివేయడం జరుగుతుంది.

మంగళవారంనాడు అలెగ్జాండ్రియాలోను, బుధవారంనాడు కైరోలోను ప్రదర్శనలు జరుపవచ్చును

దక్షిణాఫ్రికా రక్షణకు అమెరికా ఆయుధ సామగ్రి

వాషింగ్టన్, నవంబరు 10 అమెరికారక్షణరంగం నుంచి మిలిటరీసామగ్రి కొనుక్కోటానికి దక్షిణఆఫ్రికా ఈవేళ అమెరికా ప్రభుత్వంతో ఒక ఒడంబడిక చేసుకుంది ఈ ఒడంబడికప్రకారం అమెరికా సప్లయిచేసే ఈ మిలిటరీ సామగ్రియావత్తు దక్షిణఆఫ్రికా రక్షణకే వినియోగించబడుతుంది. అమెరికా అనుమతిలేకుండా ఈ సామగ్రిని దక్షిణఆఫ్రికా ప్రభుత్వం ఇతర దేశాలకు అమ్మివేయకూడదు

బ్రిటన్ ఈజిప్టు వివాదంలో విషమ పరిణామం

కైరో, నవంబరు 11 సూయజ్ కాలువ తగాదా కారణంగా బ్రిటన్. ఈజ్పుల మధ్య ఏర్పడిన తీవ్రత, తత్ఫలితంగా అరబ్ రాజ్యాలలో సంభవించిన కిల్లోలము

ఈ వారం మధ్యలో విషమించవచ్చని ఇక్కడి రాజకీయ పరిశీలకులు విశ్వసిస్తున్నారు

అయితే బ్రిటన్, ఈజిప్టుల మధ్య తిరిగి రాయబారాలయినా ప్రారంభం కావచ్చు, లేదా ఇప్పటి తీవ్ర పరిస్థితులు విషమించగానైనా పరిణమించవచ్చునని క్రిందటి వారంలో సూచనల ననుసరించి గోచరిస్తున్నది. ఏదైనా ఇకముందు పరిస్థితి పారిస్‌లో జరిగే సంఘటనలపై ఆధారపడి ఉంటుంది

మధ్యప్రాచ్య రక్షణకు పశ్చిమ దేశాలు చేసిన ప్రతిపాదనలను అరబ్ రాజ్యాలు అంతియంగా నిరాకరించవచ్చు. అయితే వాటిని అంగీకరించడంపట్ల మరి రాజ్యాలు ఇచ్చేహామీలపై ఆధారపడి ఉంటుంది. వాటిలోకెల్లా ఎక్కువ ప్రధానమైనది ఆంగ్లో-ఈజిప్షియన్ తగాదా పరిష్కారం. ఇజ్రేల్, టర్కీ దేశాల విషయంలోకూడా తగిన హామీలు కావాలని అరబ్ రాజ్యాలు కోరవచ్చు. అరబ్ రాజ్యాల ఏకమత్యాన్ను, ఆంగ్లో-ఈజిప్షియన్ విదేశాంగ మంత్రుల సంభాషణలు ఈజిప్టు విషయంలో బ్రిటన్ పై బ్రిటన్ మిత్ర దేశాలు చేస్తున్న ఒత్తిడి

2-వ పేజీ చూడుడు

నేపాల్ ప్రభుత్వంనుంచి కాంగ్రెస్ మంత్రుల నిష్క్రమణ

ఖట్మాండు, నవంబరు 11 "నేపాలు మంత్రివర్గంలోని కాంగ్రెసు పక్షపు సభ్యులకు మొదటినుంచి సామరస్యం లేకపోయిన కారణంచేత సహకరించడానికి వీలులేని పరిస్థితి ఏర్పడినది. అందువల్ల నేపాల్ కాంగ్రెసు ప్రతినిధులు మంత్రివర్గంనుండి వైదొలగ నున్నారని మంత్రివర్గంలోని నేపాల్ కాంగ్రెసువర్గంవారి నాయకుడు శ్రీ బి. పి. కోయిరాలా నేడు ప్రకటించారు. నేపాల్ కాంగ్రెసు క్రిందటి ఏడాది ప్రారంభించిన విప్లవ వార్షికోత్సవ సందర్భంలో ఖట్మాండు రేడియోనుండి ప్రసంగిస్తూ ఆయన ఇంకా ఇలా అన్నారు –

"నేపాల్‌లో ఏకీకృత ప్రభుత్వం ఏర్పడినదే తప్ప మంత్రివర్గంలో ఉండడానికి నేపాల్ కాంగ్రెసు అంగీకరించదు."

సిరియా ప్రధాని రాజీనామా

డమాస్కసు, నవంబరు 9. సిరియా ప్రధాని హాస్సను హాకీంగారు రాజీనామా యిస్తామని సిరియా ప్రెసిడెంటుకు తెలియజేశారు కొత్త ప్రధానిని నిర్ణయించుటకు వలసిన దన్నారు. కొత్త ప్రధానిని నిర్ణయించుకొన్న పిమ్మట శాసనసభ యిష్టానుసారం

అరువారాల గడువుకు భద్రతా మండలి ఆమోదం

ఉభయపక్షాలు సమితి ప్రతినిధితో సహకరించాలని అభ్యర్థన

పారిస్, నవంబరు 10 : కాశ్మీరు తగాదా పరిష్కారానికి ఇంకా రాయబారాలు కొనసాగించాలని కోరుతూ ఐక్యరాజ్యసమితి భద్రతామండలి ఈరోజున ఒక తీర్మానం చేసినది ఈ వివాదం ఇప్పటికి నాలుగు సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్నది

భద్రతామండలి తీర్మానానికి అనుకూలంగా 9 దేశాలు ఓటు చేసినవి సోవియెట్ యూనియన్ తటస్థంగా ఉన్నది. మండలి సభ్యదేశమైనప్పటికి ఈ తగాదాలో ఒక పక్షమైన కారణం చేత ఇండియా ఓటు చేయలేదు

ఇండియా, పాకిస్తాన్‌లతో మరి ఆరు వారాల పర్యంతం రాయబారాలు జరుపవలసినదని సమితి కాశ్మీరు మధ్యవర్తి డాక్టర్ ఫ్రాంక్ గ్రాహమ్ ఈ తీర్మానంలో ఆదేశించడమైనది. అస్వస్థత కారణంగా డాక్టర్ గ్రాహమ్ ప్రస్తుతం ఆస్పత్రిలో ఉన్నారు. ఆస్పత్రి విడిచిన వెంటనే ఆయన మండలి తీర్మానానుసారం ఇండియా, పాకిస్తాన్‌లతో చర్చలు ప్రారంభిస్తారు నేటి మండలి సమావేశంలో ఈ ఉభయదేశాల ప్రతినిధులు ప్రసంగించలేదు.

చర్చాప్రారంభం కావడానికిముందు జాతీయవాద చైనా ప్రతినిధి డాక్టర్ టింగ్ ఫూ టిసెయాంగ్ మండలి సమావేశంలో పాల్గొనడం అక్రమమని రష్యాప్రతినిధి సరాక్కిన్ అభిప్రాయపడ్డారు ఈనెలలో భద్రతామండలి అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న డా॥ టిసియాంగ్ రష్యా ఆక్షేపణ చెల్లనేరదని నిర్ణయించారు.

అనంతరం కాశ్మీరు సమస్యను ఎజెండాలో చేర్చడానికి మండలి అధ్యక్షుడుచేసిన ప్రతిపాదన ఏకగ్రీవంగా ఆమోదించబడినది. పాకిస్తాన్ ప్రతినిధి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్‌ను సమావేశంలో పాల్గొనమని అధ్యక్షుడు కోరారు

డాక్టరు ఫ్రాంక్ గ్రాహమ్ అస్వస్థతగా ఉన్నందుకు డాక్టర్ టిసియాంగు విచారం వెలిబుచ్చారు

బ్రిటన్ అమెరికా సంయుక్తంగా మండలిలో ప్రతిపాదించినతీర్మానాన్ని బలపరుస్తూ బ్రిటిషు ప్రతినిధి సర్ గ్లాడ్విన్ జెబ్ ఇలా చెప్పారు.

మరికొంత కాలం రాయబారాలు కొనసాగించడం వల్ల ఉభయపక్షాలవారికి అంగీకారం కుదిర్చే అవకాశం ఉన్నదని ఆధమం అంగీకారం కుదర్చడానికి తగిన పరిస్థితులైనా నెలకొల్పవచ్చునని డాక్టర్ గ్రాహమ్ తలుస్తున్న పక్షంలో ఆయనకు అట్టి అవకాశం కల్పించడం అవసరం. డాక్టర్ గ్రాహమ్ అదే అభిప్రాయం కలిగి ఉన్నారు. ఈలోగా మండలి అంతిమ నిర్ణయానికి ప్రతిబంధకం కాగల ఎట్టి చర్యలను కాశ్మీరు రాజ్యాంగ పరిషత్తు జరుపకూడదు.

అమెరికా ప్రతినిధి ఎర్నెస్టుగ్రాస్ ఇలా చెప్పారు : "ఈవివాదం అపరిష్కృతంగా ఉండడం అపాయకరం. ఉభయపక్షాలవారికి అంగీకారంకుదిర్చి దీనిని పరిష్కరించడమే మండలి లక్ష్యం. డాక్టర్ గ్రాహమ్‌తో చర్చలలో ఇండియా, పాకిస్తాన్‌ల నాయకులు సమాధాన పూర్వకమైన వైఖరి అవలంబించారు. ఆ ఉభయ దేశాలను అంగీకారం కుదర్చడానికి తగిన ప్రతిపాదనలను డాక్టర్ గ్రాహమ్ చేసివుండవచ్చు ఆయన కృషిని బలపరిచి ఆయనకు తోడ్పడడం మండలిక కర్తవ్యం. కాశ్మీరు రాజ్యాంగ పరిషత్తుకు సార్వభౌమాధికారం ఉన్నదంటూ షేక్ అబ్దుల్లా ఇచ్చిన ప్రసంగం అమెరికాకు ఆందోళన కలిగిస్తున్నది." అక్టోబరు 16 న వాత్యీచేయబడిన పాకిస్తాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్‌కు తన తోడ్పాటు సమర్పిస్తూ, ఆయనమృతి పాకిస్తాన్‌కి కాక ప్రపంచ మంతటికీ తీరని నష్టమని గ్రాస్ అన్నారు.

డాక్టర్ గ్రాహమ్ ఇండియా, పాకిస్తాన్‌లమధ్య విభేదాలు చాలవరకు తొలగించి, అంగీకారం కుదరడానికి అనువైన పరిస్థితులు కల్పించారని నెదర్లాండ్సు ప్రతినిధి అన్నారు.

బ్రాజిల్, ఫ్రాన్సు, ఈక్వెడార్‌ల ప్రతినిధులుకూడా తీర్మానాన్ని బలపరిచారు. టర్కీ ప్రతినిధి సర్పోర్పర్ తీర్మానాన్ని బలపరుస్తూ, కాశ్మీరు రాజ్యాంగ పరిషత్తు స్థాపన భద్రతామండలి ఆదేశాలకు విరుద్ధమని పునరుద్ఘాటించారు

ఆస్ట్రేలియా వారి ప్రతినిధి డాక్టర్ జి పి సిన్హాంగ్ తీర్మానానికి అనుకూలంగా ఓటు చేయనున్నట్లు చెప్పారు కాశ్మీరు జరగడానికి ముందుగా తీర్మానంలో "సంస్థానం" అనే మాటకు ముందు కాశ్మీరు జమ్మూ చేర్చాలని గ్రాస్ కోరారు.

ఆ ప్రతిపాదనను సర్ గ్లాడ్విన్ జెబ్ కూడా బలపరుస్తున్నట్లు ఆయన చెప్పారు.

తీర్మానం సూక్ష్మపాఠం

ఆంగ్లో - అమెరికన్ తీర్మానంలో ఇలా ఉన్నది. "1951 మార్చి 30 న తేదీని భద్రతామండలి చేసిన తీర్మానానికి అనుగుణంగా తాను కొనసాగించిన రాయబారాలపై డాక్టర్ ఫ్రాంక్ గ్రాహమ్‌సమర్పించిన నివేదిక పరిశీలించదగినదని. తనని వేదిక సమర్పిస్తూడా॥ గ్రాహమ్ అక్టోబర్ 18 న మండలిలో ప్రసంగించారు

"1951 సెప్టెంబరు 7 ఇండియా-పాకిస్తానుల ప్రధానులకు పంపిన సందేశంలో కాశ్మీరు నిష్పాక్షికరణకు

2-వ పేజీ చూడుడు

రాష్ట్ర సత్యాగ్రహం వాయిదా

ఎన్నికలలో పోటీచేయ రాష్ట్ర స్థాపకసంఘ సంకల్పం

గుంటూరు, నవంబరు 11 : నిన్న సాయంకాలం శ్రీరం సుబ్బారావుగారి అధ్యక్షతనసమావేశమైనరాష్ట్రస్థాపక సంఘకార్యవర్గ సభ్యులు ఆంధ్ర రాష్ట్రంకోసం ఆరంభించదలచిన సత్యాగ్రహాన్ని డిసెంబరు 11 వరకు వాయిదా వేయనిశ్చయించుకొన్నారు. ఆరంభించి అన్ని కంట్రోళ్లను ఎదుర్కొనటమూ, గ్రామ గ్రామాలలో యాత్రలు నడిపించటం మొదలైన కార్యక్రమాలతో యీ నెల 11 నుంచే సత్యాగ్రహం ఆరంభం కావాలని లోగడ నిర్ణయమైవున్నది. ప్రస్తుతం నెహ్రూతోటి ఆచార్య వినోబాజీ ఆంధ్ర రాష్ట్రం విషయమై సంప్రదింపులు జరుపుతున్న కారణంగా సత్యాగ్రహాన్ని వాయిదా వేశారు. ఇలాటి వుద్యమం ఆరంభం కాబోతున్నట్లు ప్రభుత్వానికి ఒకనెల రోజులు ముందుగా నోటీసు యివ్వాలని తీర్మానించుకొన్నారు.

సత్యాగ్రహ ప్రమాణ పత్రంపై సంతకం చేయ సంసిద్ధులైనవారిని రాష్ట్ర స్థాపన సంఘంవారు ఎన్నికలలో అభ్యర్థులుగా నిలబెట్టదలిచారు. ఈ అభ్యర్థులు రాష్ట్రస్థాపక సంఘం ఆజ్ఞయిచ్చినప్పుడు తమ సభ్యత్వాలకు రాజీనామా లీయవలసివుంటుంది. స్వామి సీతారాం ప్రాయోపవేశ దీక్షను విమర్శించిన కాంగ్రెసు పార్టీ అభ్యర్థులను యీ సంఘంవారు ఓడించేందుకు కృషిచేస్తారట. (స్వ. వి.)

త్వరలోనే జిల్లాకొక క్షయ ఆస్పత్రి ఏర్పాటుకు ప్రభుత్వ సంకల్పం

ఆరోగ్యమంత్రి కళా వెంకట్రావుగారి ప్రకటన

గుంటూరు, నవంబరు 10 : త్వరలోనే జిల్లాకొక క్షయ ఆస్పత్రిని యేర్పాటుచేయడానికి లేదా, జిల్లా హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రికి క్షయవ్యాధి చికిత్సాలయమును అనుబంధంచేసి నడిపడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని, మద్రాసు రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి గౌ॥ కళా వెంకట్రావుగారు నేడిచట వెల్లడించారు.

అర్హతగల డాక్టరు లభించని కారణంగా, రాష్ట్రంలో 189 గ్రామీణ వైద్యశాలలు మూసివేయబడుచున్నవని కూడా వెంకట్రావుగారు తెలియజేశారు.

ఆరోగ్యశాఖామంత్రి కళావెంకట్రావుగారు ఈ విధంగా ప్రసంగించారు: గురుల్ డిస్పెన్సరీలలో (గ్రామ వైద్యశాలలు) ఉంచగా స్వీకరించడానికి యిష్టపడకపోతే, నిర్బంధంగా ఆ ఉద్యోగాలు చేయించవలసివస్తుందని, వైద్యులను వెంకట్రావుగారు హెచ్చరించారు. తమకు తలపెట్టినపని సర్వశక్తులూ ధారపోసి సాధించి తీరతానని వెంకట్రావుగారన్నారు.

వెంకట్రావుగారు యీమంత్రిత్వ వెంకట్రాజుగారితో కలిసి ఉదయం ఇచటికి వచ్చారు. వైద్యవృత్తిలో వున్నవారు రెడ్ క్రాస్ భవనాలవద్ద వెంకట్రావుగారికి ఘనమైన స్వాగతం ఇచ్చారు.

ఆంధ్రరాష్ట్ర వైద్య సంఘం వారు రావుగారికి స్వాగతపత్రాలు సమర్పించారు. ఈస్వాగతి పత్రాన్ని డా. జి. వి. హనుమంతిరావుగారు చదివారు. గుంటూరుజిల్లా వైద్య సంఘం వారు సమర్పించిన స్వాగతి పత్రాన్ని డా. వి. అనంతిరావుశాస్త్రిగారు చదివారు. గుంటూరు పట్టణ వైద్య సంఘం వారి స్వాగతి పత్రాన్ని డా. పి. సుబ్రహ్మణ్యం చదివారు.

గుంటూరు వైద్యకళాశాలను శీఘ్రంగా అభివృద్ధిపరచాలని పట్టణంలో నీటిసరఫరా మురుగుపారుదల స్కీములను అమలుపరచాలని, ఫీజికల్ సర్టిఫికెటిచ్చే విషయంలో తారతమ్యం చూపకూడదని, చాలాకాలం టెంపరరీ సర్వీసులో పనిచేసినవారిని శాశ్వత సర్వీసులోకి తీసుకోవాలని, మొబైల్ మెడికల్ యూనియట్లను వారంరోజుకొకటిగేం దుకు గాను మందులు ఇప్పించాలని టి. బి. హాస్పిటల్‌ను ప్రారంభించాలని, మొదలుగాగల కోర్కెలు యీ స్వాగతి పత్రాలలో పేర్కొనబడినాయి. ఈకోర్కెలన్నిటినీ తీర్చవలసిన అవసరం ఎంతైనా ఉన్నది

కాంగ్రెస్ స్థాపించదలచే శ్రేయోరాజ్యంలో ప్రజలకు కావలసిన కనీస ఆరోగ్య చర్యలు కల్పించడం కూడా ఒక ప్రధానాంశం. సి. క్లాసు పన్నులతో ఎ.క్లాసు రాజ్యం నిర్మించడం అసాధ్యం. అని మంత్రి గారు సమాధానమిస్తూ గుంటూరు వైద్య కళాశాలను గురించి సవిస్తారంగా తెలిపారు.

బ్రెజిల్ అణుశక్తి సంపద

—(o)—

అమెరికాతో ఒప్పందం

రియోడిజనీరో, నవంబర్ 10 బ్రెజిల్ అణుశక్తి పరిశ్రమకు అమెరికా సహాయం చేస్తూందనీ బ్రెజిల్‌కు అదనంగా ఉన్న అణుశక్తి ముడిపదార్థాలకు బదులుగా అణుశక్తి యంత్రాలను అమెరికా ఇస్తుందనీ, ఈ విషయమై సంతకాలతో ఒప్పందం జరక్కపోయినా పెద్దమనుష్యుల ఒప్పందం జరిగిందనీ అమెరికా అణుశక్తి సంఘ నియుక్తుడు గార్డనర్ దీన్ నేడిక్కడ ప్రకటించారు.

బ్రెజిల్ సైనిక పాఠశాలలో జరిగిన ఒక విందులో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ విందుకు బ్రెజిల్ యుద్ధమంత్రికూడా హాజరయినారు.

రైల్వే పనివారి తగాదాల పరిష్కారానికి ఏర్పాటు

సమాలోచనల సంస్థ స్థాపనకు నిర్ణయం: ఢిల్లీలో ఉభయపక్ష చర్చల పర్యవసానం

ఢిల్లీ, నవంబరు 10 రైల్వే కార్మికులకును, రైల్వే అధికారులకుమధ్య వివాదములు కిలిగినప్పుడు ఉభయుల మధ్య సమాధాన సంప్రతింపులను, రాయబారములను జరుపుకోడానికై స్థిరంగా ఒక సమాలోచనల సంఘాన్ని ఏర్పాటుచేయు విషయమై అఖిలభారత రైల్వేకార్మికసమితికిని, భారతప్రభుత్వ రైల్వేశాఖామంత్రికి ఒక ఒడంబడిక కుదిరినట్లు రైల్వేశాఖామంత్రి ప్రకటించారు.

కార్మికసమితి తరఫున జయప్రకాశ నారాయణగారును, ఇండియా ప్రభుత్వం తరఫున రైల్వే మంత్రియును కలిసి ఢిల్లీలో జరిపిన సంభాషణల ఫలితంగా యీ ఒడంబడిక కుదిరింది. ఈ సంభాషణలు నేటితో ముగిసినవి.

రైల్వే ఉద్యోగుల విషయములోను పనివాండ్ల విషయంలోను ప్రభుత్వము ఏ విధంగా క్రమశిక్షణ బాధ్యతలను జరుపవలెనో ఆ విషయమై కూడా ఒక ఒడంబడిక కుదిరింది కరువు బత్తెమును జీతంతో కలిపివేయ వలసినని కార్మికసమితి తరఫున కోరబడినను, ఆ విషయమును ఇంకా అలుపంటే మరికొన్ని మార్పులను చేయు విషయమై ఆలోచించుటకు ఒక విషయ పరిశీలన వర్గములను ఏర్పాటు చేయుచున్నామని రైల్వేమంత్రి జవాబు చెప్పెను.

రైల్వే కార్మికులకును, రైల్వే అధికార్లకును తగాదా కలిగినప్పుడు, రైల్వే యూనియను ప్రతినిధులు రైల్వే మండలి ఆఫీసర్లతోను జనరలు మేనేజరుతోను మాట్లాడి సంప్రతించుకొని పరిష్కారం చేసికోవచ్చు అలా పరిష్కారం కాని వ్యవహారాలు రైల్వే బోర్డుకు నివేదించవలెను. వారు ఉభయులకు మధ్య పరిష్కారం కాని విషయములుఉంటే ఒక విచారణ మండలిచే ఆ తగాదాలు విచారణ చేయబడవలెను. ఆ విచారణమండలిలో కార్మికసమితి ప్రతినిధి, రైల్వే అధికార వర్గపు ప్రతినిధి ఉంటారు. అధ్యక్షుడు గా ఉభయపక్షాలకు చెందని తటస్థుడు ఉంటాడు. ఈ విచారణమండలి తీర్పు నిర్ణయమును గవర్నమెంటు తిరస్కరించివట్లయితే తిరిగి ఆ వివాదాంశమును రెండేళ్ల వరకు కార్మికసమితి వారు తిరిగి ప్రస్తావించకూడదు. విచారణ మండలి నిర్ణయాన్ని ప్రభుత్వం త్రోసివేసినా, కొంతవరకే తిరస్కరించినా, ఒక్క సంవత్సరం అయినప్పిమ్మట ఆ వివాదాంశమును మరల తిరిగి తగాదా చేయవచ్చును. రైల్వేలకు అయ్యే నేల బొగ్గులబర్చు తగ్గించు విషయమై పూర్తిగా పరిశీలన చేయుటకొక కమిటీని ఏర్పాటు చేయుటకు నిశ్చయింపబడినది.

రాకెట్ విమానం ప్రేలుడు

లాస్ ఏంజిల్స్, నవంబరు 10 స్వదేశన్నా ఎక్కువ వేగంతో ప్రయాణంచేసే ఒక రాకెట్ విమానం క్రిందటి రాత్రి హెచ్చెత్తివద్ది పేలిపోయింది

దేదీప్యమానమైన అగ్నిగోళం

న్యూయార్కు, నవంబరు10 క్రిందటి రాత్రి న్యూయార్కు వద్ద ఒక మూడు నిమిషాలపాటు ఆకాశంలో ఒక వింత ద్విగోళం ద్యోతకం అయింది దేదీప్యమానమైన ఒక అగ్నిగోళం ఎర్రని వాలంబరి నివ్వవి పరిభ్రమిస్తున్నట్లు కన్పించింది దీనంతటికి ఏవిధ శబ్దాలు ఉద్భవించలేక పోయాయి.

శ్రీసుధ
తలయెర్కు సమస్త వ్యాధులను నశింపజేయును. సత్వం తనమును కలిగించును. ఒక నెలకు సరిపోవు 1 తు॥ రు. 4-0-0 లు మాత్రమే
శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్స్
రాజమండ్రి.

మౌంట్‌బాటన్ దౌత్యం .... (17)

అలెన్ కాంబెర్ జాన్సన్

దేశంలో జీవత్వం: రాజాజీ ఆవేదన

(ప్రభుత్వ స్థానం, న్యూఢిల్లీ, 9, నవంబరు 1947, బుధవారం.)

మద్రాసు నుంచి వస్తూవుండే కొందరు పత్రిక అంటే వాకు ఎంతో చెప్పవలసి వుందని రాజాజీతో అన్నాను. అందులో ఆశ్చర్యం ఏమీ లేదని ఆయన అన్నారు. ఈ పత్రిక పంథొమ్మిదవ శతబ్దంనాటి బ్రిటిషు పత్రికల మితవాద సంప్రదాయాన్ని అనుసరిస్తూ వుంటుంది అంగవల్ల బ్రిటిష్‌వాడైన వాకు ఆ పత్రిక నచ్చిందంటే, అందులో విచిత్రం ఏమీ లేదని ఆయన అభిప్రాయంగా కన్పించింది. వున్నగాన్ని వున్నట్లు చెప్పటంలోనూ, అప్పుడప్పుడు అతిశయోక్తులకు దిగడంలోనూ, భారతదేశం పత్రికలు, అమెరికా పత్రికలకు దీటుగా వుంటాయని వర్ణనన్ అన్న మాటలకు రాజాజీ నిజమేనన్నట్లు తలవూచారు. బ్రిటిష్ పత్రికల్లో 'కంట్రీ లైఫ్' (పల్లెజీవితం) నీ అర్థకు బాగా నచ్చినట్లు వుంది. అందులో విషయాలు బహుళంగా వుంటాయి. ఒకరకమైన పవిత్రభావం గూడా అందులో ఎటు చూచినా కన్పిస్తూ వుంటుంది. ఆ పత్రిక ఈ రెండు లక్షణాలు ఆయన మనస్సుకు వచ్చాయి. ఇండియాలో అట్టి పత్రికలు ప్రచురితాలు కావాలని ఆయన ఆశయం. అందాకా ఈదేశం పత్రికలకన్నా, బ్రిటిష్ పత్రికలు మెరుగ్గానే వుంటాయని ఆయన అన్నారు.

ఆ తరువాత ఆయన దేశంయొక్క స్థితిగతులను గూర్చి మాట్లాడారు. ఇవి తనకు విషాదాన్ని కల్గిస్తున్నవిగా వున్నాయి. గాని సుఖాపాదులు గా మాత్రం లేవు ఆరిభ్రాంతి నై, ఆయన్ను ఓదార్చుదామని చూచాను. కాని దేశంలో ప్రవర్తిస్తున్న సర్వమైన అల్లకల్లోలములూ, తాను ఇంతవరకు ఎటి కలలను కంటూ వచ్చాడో, వాటిని కుదిపి, కదపివేశాయి. "మేము ఇతర దేశాల వారికంటె ఉన్నతులమన్న భావంలో ఎప్పుడూ వుంటూవుండేది. మాకు ఒక మహావ్యక్తి నాయకత్వంలో పనిచేసే భాగ్యం లభించడం గూడా వాలో ఈ భావం కల్గడానికి కొంత కారణం. అని చెప్పక తప్పదు. ఆ వ్యక్తి మరణానికి రాజకీయాలకు లగిపుకుదిర్చాడు. ఇందుకోసం తన రాజకీయ జీవితాన్ని ఆ వ్యక్తి కుంచించుకున్నాడా అంటే లేదు. ఆ రాజకీయాల పోటి మతం కలుషితం అయ్యేటట్లు చేశాడా అంటే లేదు. ఎట్లా సాధించాడో గాని, ఉదాత్తంగా ఈ రెంటి లగంపును సాధించాడు. ఒకదానిలో మరొక దానిని ప్రతిఫలింప జేశాడు. మాకు అహింసాధర్మంలో విశ్వాసం అయన పదర్శగా, స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం దాన్ని ఆ భాగంగా తీసుకొని, పెద్ద అంగలు వేసుకుంటూ ముందుకు పోగలమని ఆశిస్తూ వచ్చాం" అని సి. ఆర్. అన్నారు. బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాటం సాగిస్తున్నప్పుడు అది ఒక మహాకార్యంగా భాసించింది ఇప్పుడు ఆ స్థితి తొలగిపోగా, భారతీయులలో భారతీయులు పాశవికత్వాలకు దిగి, చేతులారా తెచ్చిపెట్టుకుంటున్న విషాదసముద్రంలో మహాకార్యసాధనా యత్నమైన తితిక్ష అంతా కలిపి, అయిపులేకుండా పోతున్నది.

ఇప్పుడు ఏవి పాదయోగాన్ని గూర్చి రాజాజీ మాట్లాడుతున్నారో, అది ఒక్క భారతదేశంలోనే విలక్షణంగా వుండిపోయింది గా లేదు. విశ్వోపారాజ్యాల స్థితి ఇందుకు భిన్నంగా వుందనడానికి ఒక్క వీలుగూడా కన్పించనన్నా కన్పించదు. అందువల ఈ సమస్య విశ్వవ్యాప్తమైందిగా వుంది. పరిష్కారంగూడా అట్లా విశ్వవ్యాప్తమైందిగానే వుండాలి ఈ మాటలు నేను లోపలకాక పైకి రాజాజీతోనే అన్నాను. ఈ కష్టం ఒక్క ఇండియాకే నియమితమైలేక, సర్వప్రపంచ పరివ్యాప్తంగానూ వున్న ఎగుకను పొందడంలోవున్న సుఖం ఏమిటని ఆయన ప్రశ్నించారు నిజమే. అందులో సుఖం లేదు. కాని ఇండియాలో ఇట్టికష్టం తలలత్తడం ఆయన విచారాన్ని రెండింతలు చేస్తున్నది "అధికారంకోసం తగాదాలు పడుతున్నారంటే, కుట్రలకు దిగుతున్నారంటే, భేదంపొందడం వాపవికాదు కాని ఇంకేగూడ విషయం అట్లాకాగు ఈ దేశంలో మనం వున్నదంటే, ఇటి సమస్యలకు సరియైన పరిష్కారమార్గం ఏమిటో అంగుళాలుండ, ఆ మార్గాన్ని అది స్పష్టంగా నిర్దేశిస్తూ వుంది. అయితే ఇప్పుడు అంతా, తాత్కాలికంగానే అనండి, ఆ ధర్మసూత్రాన్ని విస్మరించి, తప్పుదారులో పడిపోతున్నారు. ఇది చూస్తేనే వాకు కష్టంగావుంది"అని రాజాజీఅన్నారు.

వేదధర్మం పునరుద్ధరింపబడాలి

తిరిగి వేదధర్మాభిమాని వేశం దేశంలో నెలకొంటే దేశం బాగుపడిపోతుందని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. ఏ తిద్దర్మ పునరుద్ధరణకోసం నేను ప్రార్థనలుచేస్తున్నాను. అది పునరుద్ధరింపబడుతుందని నమ్ముతున్నానుగూడా అన్నారు బ్రిటిష్ పరిపాలనలోని సిద్ధాంతాలు వేదమతంలో లేకపోలేదు. అయితే దానికి, దీనికి ఒక్క భేదం వుంది. ఈ వేదాలువున్నాయే అని ఏ ఒక్కని నాయకత్వాన్ని నమ్ముకొని వుండమని చెప్పే గ్రంథాలు కావు సోక్రటీస్, మార్క్సస్ అగ్రేయుడు మొదలైనవారు ప్రవచించినతత్వాలుగా ఈ వేదమతం ప్రవర్తిల్లలేదు వుంటుంది. మనుష్యులు ఈ రకంగా నమిపాలి, ఈ రకంగా ప్రవర్తించాలి అని అట చెబుతూవుంటాయి ఒక్క మానవ ప్రవర్తన క్రమాన్నంతా ఈ వేదాలు క్రోడీకరించివుంటాయి మరి ఈ మతం కొన్ని యుగాలుగా ఈ దేశంలో ప్రవర్తిల్లింది జనం అందుకు అలవాటు పడిపోయివున్నారు. అదీ కాక, ఈ ధర్మంలో భేదాలన్నిటి జయించడం భారతీయులకు సాధ్యం గూడా అయింది. నిజానికి ఇప్పుడు దేశంలో జరిగిపోతున్న అల్లకల్లోలం అంతకీ భయంతప్ప మరేదీ కారణం కాదనే రాజాజీ భావిస్తున్నారు ప్రతీకారంగూడా అభియంయొక్క మరో రూపమే మరి ఆడవాళ్లను, పిల్లలను దింపేటంతవరకు ఈ ప్రతీకారప్రయోగం మనుష్యులను తీసుకుపోతున్నదంటే, దాన్ని సరియైన, నిజమైన ప్రతీకారం అనేందుకు గూడా వీల్లేదు. అది తుచ్ఛమైన ప్రతీకారం, ఎవరో అన్నట్లు ఇతిహాసం పడుతున్న కష్టాలన్నీ శిక్షవంతాలై, మనయొక్క, అనుభవపీఠిలో ప్రత్యక్ష ప్రమాణాలు అయినట్లయితే, మనం ఎన్నవరం బ్రతికం. కాని అది ఏదో చెప్పరాని విషయం అడ్డుపడి అట్టి అనుభవాన్ని అందరికి ప్రత్యక్షం కాకుండా చూస్తున్నది. అందువల్ల మనచుట్టూ ఇంతటి బీభత్సంగా కల్లోలం తాండవించిపోతున్నాయన గల్గుతున్నాం.

ఈవిధంగా రాజాజీ చాలాసేపు మాట్లాడారు. సంభాషణ సౌన్నిధ్యగా బెంగాలు పరిస్థితులమీదకు జారిపోయింది. మతకలహాలు బెంగాలు తలఎత్తకుండా వుండటం గొప్పవిశేషమని రాజాజీ అన్నారు. ఇవ్వాళ్టివరకు తూర్పు, పశ్చిమ బెంగాలుల ప్రభుత్వాలు తూర్పు పశ్చిమ పాకిస్తాన్‌ల కంటె సానుకూలంగా సన్నిహితంగా పనిచేస్తున్నాయి. ఆ రాష్ట్రాల ప్రధానులు ఆదినుంచీగూడా కలిసిమెలిసి పనిచేస్తున్నారు.

తూర్పు బెంగాలునుంచి మ్యాతిరగతులకు పెండనహిందువులు కదిలి పశ్చిమ బెంగాలుకు వస్తున్నారే వున్నారు. అందులో ఏమీ అభ్యంతరాలు అయితే ఇది అద్భుతమే మేమో గాదు, పరుగులు పెంటంవల్లగాని, ప్రభుత్వం ఏకరా చెప్పుందని భయపడిగాని జరుగుతున్న పనికాదు అక్కడ లిముకు చలామణీ వుంటే బాగుపడ్డానన్న భయం, అచ్చట వుండటం తమ భద్రతావ్యాపారానికి అంతి భద్రం కాదన్న ఆలోచనకారణాలుగా వీరు కదిలివస్తున్నారు ఇండియాలో గూడా పెంచుబడిదారీ వర్గాల వారు ఇట్టిభయాలను పెంచుతూ వే సంస్థావాలకు కదిలి పోయారు. తూర్పు బెంగాలునుంచి ఆ హిందువుల కదిలికకు, ఇండియాలో ఈ పెట్టుబడిదారీ వర్గాల కదలికకు భేదం ఏమీ లేదనీ గా జాజీ స్పష్టంగా చెప్పారు అదికాక ముందు ముందు ఇందువల్ల కష్టంపాలు, నష్టంపాలు అయ్యేది గూడా హిందువులేనని ఆయన గమనించను గూడా గమనించారు.

ఇంగ్లండుయొక్క రాజకీయ భవితవ్యాన్ని గూర్చి మాట్లాడుతూ ఆయన నోరు జారప్పరించారు. ఇండియాలో జరిగిపోయినదాని అంతిఫల్లా కార్మిక ప్రభుత్వానికి లాభం కన్నా, నష్టమే ఎక్కువ వాటిల్లిందని ఆయన భావంగా తోచింది ఇంతేలో నేను అందుకొని, చర్చిల్ అసలు విషయాన్ని అతిశయోక్తులతో నింపి, రూపాంతరం పొందించాడనిఅన్నాను.

భారతప్రభుత్వంచేతిముద్దనోట్లోగా ఏరోజు కారో జను ఈడ్చు కుంటూ పోతున్నదని ఆయన భావిస్తున్నారు. సెహూలు తలకు మించిన బరువును మోస్తున్నాడు. అంతా చికటిగావుంది. గాంధీ ఒక్కడే అందులో ఆశగా, బలంగా నిలబడి వున్నాడు. ఆయన చెప్పేమాటలు చలామణీ అయితే స్థితిగతులు తప్పకుండా బాగు పడతాయి అని అన్నారు.

ఇక వెళ్ళిపోదామని మేములేచాం ఇంతలో అంగరక్షకుడు ఒకడు వచ్చి శ్రీ భాభా రావడానికి ఇంకో పది నిమిషాలు ఆలస్యం అవుతుందని చెప్పాడు. "బతికాం బాయిబా! ఇదిన్నిరాణం లేచి వచ్చింది" అని సి. ఆర్. అన్నారు.—ఇట్టే మౌంట్ బాటన్ నోట ఎప్పుడు రాదు. ఆయన అట్లా అంటాడని అనుకునే వాళ్లు గూడా లేరు.

'ఏమాత్రం ఏమరుపాటు లేకమన సంస్కృతిని రక్షించుకోవాలి'

నగరాంధ్ర విద్యార్థి విజ్ఞానసమితి సంస్కృతి సప్తాహోత్సవాల ప్రారంభం

మదరాసు, నవంబరు 11 చన్నపురి ఆంధ్రవిద్యార్థి విజ్ఞానసమితి వారి సంస్కృతీ సప్తాహోత్సవాలునిన్నటి నుండి గవర్నమెంటు ఆర్టుకళాశాలలో ప్రారంభమైనాయి. మొదటిరోజు కార్యక్రమానికి శ్రీ హెచ్. ఎం. రెడ్డి గారు అధ్యక్షత వహించారు

శ్రీమతి వసంతాదేవిగారి ప్రార్థనానంతరం శ్రీ నిడదవోలు వెంకటరావుగారు "పాహిత్రీ స్తుతి" చేశారు.

సమితి అధ్యక్షుడు శ్రీ ఆనంద శాస్త్రిగారు సభికులకు స్వాగతమిస్తూ ఆంధ్ర విద్యార్థులలో సంస్కృతిని పెంపొందింపచేయుట సమితియొక్క ఆశయమని అన్నారు. ఆ ఉద్దేశంతో వివిధ ప్రాంతాలనుండి అనేకమంది పండితులు, కవులను ఆహ్వానించి ప్రసంగములుఏర్పాటు చేయబడ్డాయి. చెన్నపురిలోని విద్యార్థులలో విజ్ఞానాన్ని, సంస్కృతినీ పెంపొందించుట సమితి ఆశయం. ఆంధ్రవిద్యార్థి విజ్ఞానసమితి అన్నంతమాత్రంచే ఆంధ్రులు కూపస్థ మండూకాలనుకోకూడదు. ఇంటగెలిచి రచ్చగెలవమన్నారు. ముందు మన విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే ఇతరుల విజ్ఞానాన్ని తెలుసుకొనుటకు, అభివృద్ధికి కృషిచేయుటకు వీలవుతుంది. సమితి తెదవున సంస్కృతివారం జరుపుట కిది ప్రథమం. నేనినుండి 18వ తారీకు వరకు ప్రతిరోజూ సా॥ 5-0ల నుండి ఏకాంకిక నాటికలు, నాట్యసంగీత ప్రదర్శనాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ సప్తాహాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ హెచ్. యం. రెడ్డి గారు మాట్లాడుతూ సమితి ఏర్పాటు అయినందుకు సంతోషం పలికి చెప్పినట్లు మంటి సంఘాలవల్ల ఒకరి భావాలను ఇంకొకరు తెలుసుకొనుటకు అవకాశమేర్పడుతుందన్నారు. మనము మనదేశం సంధిసమయంలో వున్నాం ఆ విషయాన్ని గుర్తుంచుకుని వ్యక్తిత్వాన్ని చంపుకోకుండా జాతీయతను పెంపొందింపవలసివుంది. మనము భావాలు ప్రాతఃసమిక విభిజనపు అనుకూలురు గా నున్నారు

తిరువాతి శ్రీ ఆనంద బాపిరాజుగారు ఆంధ్ర సంస్కృతిగురించిమాట్లాడుతూ యిట్లా అన్నారు.

"ఇవల ఒక పత్రిక వ్యక్తి, సంస్థ కంటె గొప్పవారు కావలి ప్రయోగిదాంతో నేను ఏకీభవించను ఏ విధంగా వ్యక్తి గొప్పవాడని నా అభిప్రాయం. వ్యక్తిగత భావాలను ఇతరులమీద రుద్దుటకు మనిషి సంస్థలనునిర్మిస్తూ వుంటాడు. పనితీరిపోగానే వదిలివేస్తాడు. ఈనాడు కాంగ్రెసు ఇంతగొప్పది ఎలా అయింది. గాంధీగారి వ్యక్తిత్వంవల్లనే అయింది. వ్యక్తుల గొప్పతనం పోగానే సంస్థలుపోతాయి, సంస్కృతి మాత్రం యుగయుగాలుగా మనకు భక్తిత్వం ఇస్తూ, వ్యక్తిత్వం నిలుపుకుంటూ నిలబడివుంది అందుచేత నే ఆంధ్ర సంస్కృతి యనీ వందపసంస్కృతి యనీ భారతీయ సంస్కృతిలో భాగాలుగా వుండిపోయాయి ఇతర సంస్థలు మనతోవచ్చినవే ఆంధ్ర విద్యార్థులు ఈ సంస్థను యేర్పాటు చేయడం చాల సంతోషకరమైన విషయం 1919 లో మేము చదివే రోజుల్లో ఆంధ్రవిద్యార్థి మహాసభ అంటూ వుండేది. తరువాత కూడా అప్పుడప్పుడు సంస్థలు ఏర్పడుతూ అవి అన్నీ అంతరించి పోయాయి మరల ఆంధ్ర విద్యార్థులు ఈ సంస్థను స్థాపించటం చాల బాగుంది.

చెన్నపురి అంతా ఆంధ్రులకు కావాలని నేను దబ్బలాడను అంతా మనదేనని చరిత్ర ప్రకారం, లాప్రకారం వస్తుకున్నా చెన్నపురి అంతా ఆంధ్రులకు ఇవ్వాలంటే నాకు కష్టంగానే వుంది. చెన్నపురిని రెండు భాగాలుగ ఉత్తర చెన్నపురి, దక్షిణ చెన్నపురిగ విభజించిన అంతా కలిసిమెలిసి వుండవచ్చును. సినిమా రంగంలో చూసేండి తెలుగు నిర్మాతలు, తెలుగు, అగ్రచిత్రాలు, అరవ నిర్మాతలు అరవం, తెలుగు చిత్రాలు తీస్తూ వున్నారు. రెండూ జయప్రదంగానే వున్నాయి. వైజయంతిమాల, అరవ తెలుగు మాట్లాడినా భానుమతి తెలుగు, అరవం మాట్లాడినా అందంగా, ఆనందంగానే వుంటోంది. సంస్కృతులు రెండూ కలిసి మెలిసి అభివృద్ధి కావాలంటే ఆంధ్రులకు ఆంధ్ర రాష్ట్రం అరవలకు తమిళ రాష్ట్రం ఏర్పడాలి లేకపోతే లాభంలేదు పంతులు నెహ్రూ ఎంతో అర్థపడ్డా ఆగలేదు ఈ మహా ఉద్యమంలో అకస్మాత్తుగ పడిపోవటం తప్ప ఆయన ఏమీ సాధించలేదు. ఈ విషయాన్ని రాజకీయ నేతలకు వదలి పెట్టాం అయినా మనం మాత్రం వారికి హెచ్చరికలు మాత్రం చేస్తూనే వుంటాం.

ఏ మాత్రం ఏమరపాటు లేకుండా మనం మనసంస్కృతి పరిరక్షణకు పనిచేయాలి, వుండాలి భాషను బట్టి మనవారి కొకటి కూడకొంగా వుంటాయి. ఒకనాడు కాలం ఎవరి, కృష్ణా నదుల

బ్రిటన్ - రష్యా స్నేహ సంబంధాల నీతి

(1 వ పేజీ తరువాయి)

మధ్యప్రాచ్య రక్షణపుల అరబ్ రాజ్యాలన్నిటిని, పర్షియా రాజ్యాలు ఇవ్వాలని హామీలు పెట్టారు నిర్ణయాలు ఆధారపడి ఉంటాయని.

దీనిలోగా మన్ మిత్రులు బ్రిటిషువారు తమ వ్యతిరేక ఉద్యోగాన్ని గుర్తుగా కొనసాగిస్తున్నారు. బ్రిటిషువారితో పోరాటం జరిగిందడానికి ప్రయత్నం కుదుర్చుకొనడానికి ప్రధాని నెహరూ పాకిస్థాన్ ప్రధానమంత్రి ఇరు రాజకీయ పక్షాల నాయకులతో రాయబారాలు జరుపుతున్నారు.

ఇస్మాయిలియాలో బ్రిటిష్ సైనికుల దురంతం

ఫయిరోజ్, నవంబరు 10 : నిన్న ఇస్మాయిలియాలో బ్రిటిషు విమాన బలానికి చెందిన ఒక కాంపోరల్‌ను అటకాయించి అతని, పట్టనున్న తుపాకులను కొనడానికి ప్రయత్నించిన ఈజిప్షియన్‌పై బ్రిటిషు సైనికులుతుపాకులు కాల్చారు ఆ ఈజిప్షియన్‌కు తీవ్రమైన గాయాలు తగిలినవి.

నిన్న కొందరు ఈజిప్షియన్ విధ్వంసకారులు ఇస్మాయిలియాలో ముగ్గురు బ్రిటిష్ సైనికులను కత్తులతో పొడిచారు ఒక బ్రిటిషు సైనికుని పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది.

సైప్రస్‌నుండి పనివారి రాక

కార్మికులకొరత తీర్చడానికి బ్రిటిష్ సైన్యాధికారులు సైప్రస్‌నుండి దిగుమతిచేస్తున్న 1,500 మంది పనివారిలో మొదటిజట్టు నిన్న ఇక్కడికి చేరారు. బ్రిటిషు డెస్టాయర్లు "అజిన్ కోర్టు", "కొరోనా"లు నిన్న ఇక్కడికి చేరినవి.

కరవస్త్రాలు

సూయజ్ కాలువ ప్రాంతంనుండి బ్రిటనుకు తిరిగి పోవలసినదనీ, లేకపోతే బ్రిటిష్ సైనికులందరినీ హతమార్చడం జరుగుతుందనీ బ్రిటిష్ సైనికుల భార్యలను హెచ్చరించే కరపత్రాలు ఇక్కడి బ్రిటిష్ సైనిక కేంద్రకార్యాలయం గోడలకు అంటించబడినవి.

"మతయుద్ధం" కొనసాగించాలని అభ్యర్థన

సూయజ్ కాలువ ప్రాంతంలో దురాక్రమణ జరుపుతున్న బ్రిటిష్‌వారిపై "మతయుద్ధం".

ప్రారంభించమంటూ ఇస్లాం మత నాయకులు చేసిన అభ్యర్థనను కైరో రేడియో నేడు ప్రసారంచేసినది.

కైరూపలేస్ మూతి ముఫ్తీహాజ్ అమీన్ అల్ హుస్సేన్, మొరాకో ఇస్తిక్‌లాల్ పార్టీ నాయకుడు ముస్తఫా సఫ్రీ, ఇతర ముసిం నాయకులు ఈ విజ్ఞప్తిపై సంతకాలు చేశారు.

పాకిస్తాన్ ముస్లిం నాయకుని హామీ

ఢాక్కా, నవంబరు 11: ఈజిప్షియనులు బ్రిటనుతో జరుగుతున్న పోరాటంలో పాకిస్తానీలు ఈజిప్షియనులను సంపూర్ణంగా బలపరచగలరని పాకిస్తాన్ జమయత్ ఉల్ ఉలేమా అధ్యక్షుడు మౌలానా షబ్బీర్ అహ్మద్ నిన్న ప్రకటించారు.

ఇరాకీ న్యాయవాదుల సమ్మె

బాగ్దాద్, నవంబరు 10: ఈజిప్షియన్‌లు సాగిస్తున్న విమోచనోద్యమం పట్ల సానుభూతి ప్రదర్శించేనిమిత్తం వచ్చే బుధవారంనుండి సమ్మె జరపడానికి ఇరాకీ న్యాయవాదులు ఈరోజున నిశ్చయించారు.

ఆస్ట్రేలియా న్యూజీలెండుల ఆమోదం

పారిస్, నవంబరు 10 : మధ్యప్రాచ్య రక్షణ వ్యవస్థ గురించి కలిగిన సందేహాలను తీరుస్తూ ఫ్రాన్సు, అమెరికా, బ్రిటన్, టర్కీ ప్రభుత్వాలు చేసిన ప్రకటనను తాము హృదయపూర్వకంగా ఆమోదిస్తున్నామని, దక్షిణ ఆఫ్రికా, న్యూజీలాండ్, ఆస్ట్రేలియాల ప్రతినిధులు ఈ వేళ యిక్కడ నిడివిడిగా ప్రకటనలు చేశారు

నడకను చూచిన సంస్కృతియొక్క వ్యక్తిత్వం తెలుస్తూనే వుంటుంది గోదావరి ప్రతిసాన నగరం చేటెప్పటికీ, కృష్ణ రాయచూర్ దాటేటప్పటికి, ఆంధ్రత్వం కనిపిస్తూ వుంటుంది. నదుల్లో కొండల్లోకూడా సంస్కృతి ప్రతిబింబిస్తూ వుంటుంది. పర్వతాల స్వరూపంకూడా ప్రాంతీయ సంస్కృతినిబట్టి రూపొందుతాయి. సంస్కృతి మన జీవితాన్ని రాజకీయాలనూ మారుస్తూ వుంటుంది మనం దానిని చూస్తూ వుంటాం. ఎవరివ్యక్తిత్వం వారిది ఆ విషయంలో వాకేమీ ఆక్షేపణ లేదు కాని వారివల్ల ఆనందం ఏమైనా వుందా లేదా అనేది వాకు ముఖ్యం. వాకు ఆట పాటలు ఇల్లా అల్లా వుండాలనే పట్టుదలలేదు. ఆంధ్ర విద్యార్థులు ఏమరపాటు లేకుండా సంస్కృతి విషయాలలో కృషి చేయాలి. చేయవచ్చును ఆంధ్ర విద్యార్థులకు ప్రత్యేకంగా ఒక ప్రదర్శనశాల నిర్మించుట అవసరం. ఆ విషయమై యోచించాలని కోరుతున్నానన్నారు.

తిరువాతి దేశీయ వైద్య కళాశాల, ఎతిరాజ్ స్త్రీల కళాశాలవారి ఏకాంకనాటికలు ఆంధ్ర బాలానందం వారి విశాఖ ప్రదర్శనం, కుమారి గిరిజ (సాంగ్) నాట్య ప్రదర్శనం, శ్రీ యం. ఎస్. నారాయణ, ఎల్. [illegible] పరిశోధకారిణి సంగీత ప్రదర్శనంతో నాటి కార్యక్రమం ముగిసింది.

హైదరాబాద్ శాసనసభకు కాంగ్రెస్ ప్రతినిధులు

రేపో మాపో అధికార ప్రకటన

హైదరాబాదు, నవంబరు 10 ఒక్కి రాయచూరు, ఉస్మానాబాదు, నిజామాబాదు జిల్లాలకు లప్ప హైదరాబాదు శాసనసభకు నిలుపదగిన తర్కిన అందరు అభ్యర్థులనూ కేంద్ర ఎన్నికల సంఘంవారు నిర్ణయించి పేశారు. రేపోమాపో అధికారరూపంగా వారి పేర్లు ప్రకటిస్తారు ఈసంగతి ఇవాళనే ఢిల్లీనుంచి తిరిగివచ్చిన దిగంబరరావు బిందూగారు వెల్లడించారు

శాసనసభలోని 175 స్థానాలపైకి ముస్లిములను 15 మందినీ, స్త్రీలను 12 మందినీ, షెడ్యూల్ జాతులవారిని 33 స్థానాలనీ ఎన్నుకోవడమయింది. ఒక్క స్వామీజీతప్ప మిగిలిన హైద్రాబాగు ఎన్నికలసంఘ సభ్యులందరూ జాబితాకెక్కారు. కాంగ్రెసు మంత్రులు నలుగురూ కూడా అందులో తప్పక ఉంటారు. బిందూగారూ, కార్యదర్శులు మాడపాటి రామచంద్రరావు, జనార్దనరావు గార్లూకూడా ఉన్నారు. ముగ్గురు పత్రికా సంపాదకులు (గోలకొండ పత్రిక - వరోత్తమ రెడ్డిగారు, తెలుగు దేశం-శ్రీమతి రాజ్యలక్ష్మీదేవి, ప్రగతి చంద్రమౌళీశ్వర రావుగారు) కూడా పోటికి నిలుస్తున్నారు స్వామీజీకి కూడా ఒకస్థానం ఇవ్వబోయారంటగాని ఆయనే నిరాకరించారంట. ఈ క్రింద వారుకూడా ఆ జాబితాలోఉన్నారు: శ్రీ గోపాలరావు ఏకబోటే, కాశీనాథరావు వైద్య, డాక్టర్ జి యస్. పిల్లాబోటే, పండిట్ నరేంద్రజీ, వజీర్ నవాజ్ జంగ్, అక్బరాలీఖాన్, మిసెస్ హుసేనాలీఖాన్, బకరాలీ మీర్జా, అబుల్ షకర్ సయ్యదాలీ, మహమ్మదాలీ ముసాలీ, దవార్ హుసేన్, ముత్యాలరావు, కె. వెంకటరంగారెడ్డి, డాక్టరు యం. చెన్నారెడ్డి ఆరిగ రామస్వామి, జమలాపురం కేశవరావు, బొమ్మకంటి సత్యనారాయణరావు, యం. యస్. రాజలింగం, కె. వంకటరామారావు, కోదాటి నారాయణరావు, మల్లికార్జునరావు, కొండలక్ష్మన్, శ్రీమతి రంగమ్మ ఓబులరెడ్డి, యం. నరసింగరావు, సంగం లక్ష్మీబాయి, హనుమంతిరెడ్డి, పి పుల్లారెడ్డి మాడపాటి హనుమంతిరావు, సుమిత్రాదేవి, జె. పి. సర్వేష్, ముకుందరావు పెద్దాంకర్, బియాపాక్షప్పగార్లు.

కాశ్మీర్‌పై తిరిగి గ్రాహం రాయబారం

(1-వ పేజీ తరువాయి)

ఆయనచెసిన ప్రతిపాదనలను మండలి ఆమోదిస్తున్నది. (1) కాశ్మీరు వివాదం శాంతియుతంగా పరిష్కరించుకోవాలనీ, యుద్ధవిరమణసంధి పాటించాలనీ, లోగడ అంగీకరించిన పద్ధతిని సమితి యాజమాన్యం క్రింద ప్లెబిసైట్ జరపడం ద్వారా కాశ్మీరు భవితవ్యం నిర్ణయించాలని డా॥ గ్రాహమ్ చేసిన ప్రతిపాదనలను ఉభయ పక్షాలవారు అంగీకరించడం ముదావహం (2) కాశ్మీరు నిష్పాక్షికరణపథకం విజయవంతంగా అమలుపరచడానికై రాయబారాలు కొనసాగించమని డాక్టర్ గ్రాహమ్‌ను మండలి ఆదేశిస్తున్నది. (3) సమితి ప్రతినిధితో సంపూర్ణంగా సహకరించి కృషిచేయమని ఉభయ పక్షాలవారిని మండలి కోరుతున్నది. (4) ఈతీర్మానం అమలులోనికివచ్చిన ఆరువారాలలో రాయబార ప్రయత్నాల ఫలితాన్ని మండలికి నివేదించమని డాక్టర్ గ్రాహమ్‌ను ఆదేశిస్తున్నది.

క్రీడారంగం

రోవర్స్‌కప్ ఫుట్‌బాల్

బొంబాయి, నవంబరు 10 రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో నేటి సాయంకాలం జరిగిన ఆటలో తూర్పు బెంగాల్ జట్టు ఒక్కగోలుతో బిన్నీ మిల్స్ జట్టును ఓడించి, క్వార్టర్ ఫైనల్‌లో ప్రవేశించారు.

జపాన్ హాకీజట్టు ఓటమి

కలకత్తా, నవంబరు 11 : నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన హాకీ ఆటలో పశ్చిమ బెంగాల్ జట్టు 5-స్కోరుతో జపాన్ హాకీజట్టును ఓడించారు.

ఇంగ్లండు జట్టు

లండన్, నవంబరు 10 ప్రస్తుతం ఇండియా, పాకిస్తాన్‌లలో పర్యటిస్తున్న ఇంగ్లండు జట్టులోని చాలర్ ఎ. ఇ. జి గోర్స్ అస్వస్థత కారణంగా ఇంగ్లండుకు తిరిగి [illegible] అతని స్థానంలో [illegible] పర్యటించనున్న [illegible] ఆలగాడు [illegible] ఓడ్ బీటర్‌ను కోరారు.

మద్రాస్ నగర భవిష్యత్తు

డా॥ పట్టాభిగారి అభిప్రాయం

మదరాసు, నవంబరు 11 "నాయకత్వమని చేతిక (జె. వి పి రిపోర్టు)కు సంతకందారుగా మదరాసు నగరమును మినహాయించిన ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు నేను ఇదివరకే అంగీకరించియున్నాను. ఇప్పుడు మదరాసునగరం భవిష్యత్ నుప్రధానమంత్రి నియమించే అధికార సంఘానికి వదలుటగూర్చి నా అభిప్రాయం అడిగారు. ఇంతకంటె తిక్కువ చేరానికి నేను మ్రొగ్గినప్పుడు ఈ ప్రతిపాదనకు నేను సుముఖుడుగా వున్నాడే భావించవలసి వుంటుంది" అని డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారన్నారు.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సందర్భముల మధ్యవర్తి పరిష్కార విషయమై స్వామి సీతారాం తమిళనాడు జాబు వ్రాసియున్నారా అని మా ప్రతినిధి అడిగా డాక్టరుగారు ఇలా చెప్పారు.

"స్వామి సీతారాం నాకు లేఖవ్రాశారు. నేను వారికి జవాబు పంపాను. నాయకత్వమని నివేదికకు సంతకందారుగా మదరాసునగరం లేని ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి నేను లోగడనే అంగీకరించియున్నాను. మదరాసు భవిష్యత్ నిర్ణయాన్ని ప్రధానమంత్రి నియమించే కమిటీకి వదులుటమాకు అంగీకారమే! ఆ విషయమై మీ అభిప్రాయం చేపుమనని అడిగారు. ఇంతకంటె తిక్కువ చేరానికి మ్రొగ్గినప్పుడు ఈ ప్రతిపాదనకు సుముఖుడనే భావించవలసి వుంటుంది అయితే ఈ సందర్భమున ఒక విషయాన్ని స్పష్టం చేయదలచుకున్నాను. జె. వి. పి. నివేదికకు సంతకం చేయనప్పుడుకూడా నా అభిప్రాయాన్ని నిష్కర్షగా వెల్లడించియున్నాను. నిర్వివాదమైన ప్రాంతాలతో రాష్ట్ర నిర్మాణానికిఅంగీకరించు నప్పుడు, మదరాసును వదిలి వేయుటకు అంగీకరించాను. కాని మదరాసు శాశ్వతంగా కోరదలరాష్ట్రంలో భాగంగా చేయుటకు అంగీకరించ లేదు చచ్చిపోవుటకు నాల్గుగోజులుముందు అనగా 1948 జనవరి 27 తేదీన మహాత్మాజీ నాపేర వ్రాసిన వ్రాతలో ఆంధ్రరాష్ట్రంలో అవివాద గ్రస్తప్రాంతాలు వుండుటకు అంగీకరిస్తే మంచిదనీ వివాదగ్రస్త ప్రాంతాలను అతిగువాత అయిదేళ్ళలోగా ఏర్పాటుచేయు కమిషన్ పక్షాన్నికి వదులుట మంచిదనీ వ్రాశారు.

ఇంకోవిషయం. జె. వి. పి. నివేదికను పరిశీలిస్తూవున్నప్పుడు నేను ఢిల్లీలాగ మదరాసునగరమును ప్రత్యేక పరిపాలనాప్రాంతంగ ఉండాలని పట్టుబట్టాను. ఆ సమయంలో అట్లా వంకి ఏర్పాటువల్ల నగరంలో ఇతరభాషల వారికన్నా జనాభాలో యెక్కువగా వున్నామంటున్న తమిళులకు వచ్చేలా భాలను మా చించాను అదే నిజమైతే వారు మదరాసు నగరమును ప్రత్యేక రాష్ట్రంగ చేయుటకు సంకోచం గాని అభ్యంతరం గాని చెప్ప నవసరంలేదు కారణం ఈ ఏర్పాటువలన వారికి తమిళ రాష్ట్రమూ ఏర్పడుతుంది. తమిళ పెజారిటీవుంటే మదరాసు నగరరాష్ట్రమూ ఉంటుంది. అంటే తమిళులకు ఒకటికి బదులు రెండు రాష్ట్రాలు ఏర్పడుతాయి ఇంగువలన జనాభాలో 86% వరకూ వున్నామనే ఆంధ్రులకు పరిపాలనలో తగుపాలు లభిస్తుందనే హామీ తృప్తి

నవంబర్ 15 నుంచీ నెహ్రూ సంచారం

హిమాచల్ ప్రదేశ్‌తో ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబరు 10: కాంగ్రెస్ అధ్యక్షుడు పండిత నెహ్రూ నవంబరు 15వ తేదీనుంచీ కాంగ్రెసుకోసం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తున్నారు. మొట్టమొదట హిమాచల ప్రదేశ్‌లో రెండురోజుల పర్యటనతో ఇది ప్రారంభమై, ఆరు, ఎనువారాల్లో దేశమంతా పర్యటన చేస్తారు.

15వ తేదీ ఉదయం ఆయన భారత విమానదళ విమానంలో పఠాన్‌కోటకు వెళ్ళి అక్కడినుంచి మోటారులో, హిమాచల్ ప్రదేశ్‌లోని బాంబా, మండీ, సుకేత్ జిల్లాలచే పర్యటిస్తారు. 17వ తేదీపొద్దుటికి ఢిల్లీ తిరిగివస్తారు.

హిమాచల ప్రదేశ్‌లో నవంబరు19వ తేదీన మూడు పార్లమెంట్ స్థానాలకూ, 32 శాసనసభా స్థానాలకూ పోలింగ్ ప్రారంభ మవుతుంది. ఇప్పటికిచీనీ,పంగీత తహసీల్‌లలో పోలింగ్ జరిగింది. సిల్మోర్ జిల్లానుంచి నిలబడ్డ ఇద్దరు కాంగ్రెసు అభ్యర్థులు పోటీ లేకుండా గెలిచారు. చీనీలో కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోయినారు.

కేంద్ర ఆరోగ్యమంత్రి అమృత్ కౌర్ కూడా హిమాచల్ ప్రదేశ్ నుంచే పార్లమెంటుకు కాంగ్రెసు తరఫున పోటీచేస్తున్నది.

పండిత నెహ్రూ డిసెంబరు మొదటి వారంలో మధ్యప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారంచేస్తారని జబ్బల్పూర్ వార్త ఒకటి తెలుపుతున్నది.

కాంగ్రెస్ ఎన్నికలసంఘం నేటి రాత్రిమహాకోశల్ నుంచి మధ్యప్రదేశ్ శాసనసభకు అభ్యర్థులను నిర్ణయిస్తుంది. నేటిరాత్రి తమిళనాడు జాబితాను గూడా పరిశీలించవచ్చునని, అందులో 60 పేర్లుతప్ప మిగిలినవన్నీ నిర్ణయమైనవనీ కాంగ్రెస్ కార్యదర్శి లాల్ బహదూర్ శాస్త్రిగారు తెలియజేశారు. ఎన్నికలసంఘం కేరళ వీరోర్ జాబితాను పరిశీలిస్తుంది. ఈ పరిశీలన కార్యక్రమం 14వ తేదీతో పూర్తి అవుతుంది.

జపాన్ యుద్ధఖైదుల విచారణ జరిపిన అంతర్జాతీయ సంఘంలో సభ్యులుగాపనిచేసి, అధికసంఖ్యాకుల అభిప్రాయాన్ని ప్రతిఘటించిన కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి డా॥ రాధాబినోదపాల్ బర్వాక్— ఆసియాపోల్ నియోజకస్థానం నుంచి మౌలానా ఆజాద్‌కు ప్రత్యర్థిగా పోటీ చేస్తున్నారు.

మహారాష్ట్రా ప్రాంతంలో షెడ్యూల్డు కాస్ట్సు ఫెడరేషన్, సోషలిస్టు పార్టీలు కలిసి, బొంబాయి శాసనసభలోని 148 స్థానాలకూ 120 మంది అభ్యర్థులను నిలబెడుతున్నారు.

పోవలిస్టు నాయకుడు జైప్రకాశ్ నారాయణ్ నేడు త్రివేండ్రానికి బయలుదేరారు. మూడురోజులు కేరళలో ఉండి, తరవాత తమిళనాడుకు వెడతారు. రిటర్నింగు ఆఫీసర్లు అతి స్వల్ప కారణాలమీద నామినేషన్లను నిరాకరిస్తుండటం ఆందోళనకరంగా ఉన్నదని ఆయన అన్నారు.

కొరియా యుద్ధం

టోకియో, నవంబరు 11: కమ్యూనిస్టుసైన్యాలు ఈ రోజున కేంద్ర రంగంలో సమితి బలాల ఆక్రమణక్రింద ఉన్న అయిదు స్థావరాలలో రెండింటిని వశపరుచుకున్నవి. ఈ రంగంలో ముఖ్యంగా కుమ్‌సాంగ్ ప్రాంతంలో పోరాటం తీవ్రంగా సాగినది.

కొరియా పశ్చిమ, కేంద్రరంగాలలో సమితి యుద్ధవిమానాలు కమ్యూనిస్టు సైనిక స్థావరాలపై తీవ్రమైన దాడులు జరిపినవి.

ఈ రోజున కూడా ఉభయపక్షాల ప్రతినిధులు పాన్‌మున్‌జాన్‌లో సమావేశమై కొరియా యుద్ధవిరమణపై సంభాషణలు కొనసాగించారు. కమ్యూనిస్టు సైన్యాలచే యుద్ధఖైదీలుగా పట్టుకొనబడిన వేలకొలది సమితి సైనికుల విడుదల జరిగేటట్లు చేయడమే సమితి ప్రధాన కర్తవ్యమని సమితి ప్రతినిధి వర్గనాయకుడు అడ్మిరల్ జాయ్ నేడు ప్రకటించారు. సాధ్యమైనంత త్వరలో యుద్ధవిరమణ సంధి జరిగేటట్లు చేయడానికి సమితి ప్రతినిధులు కృషి చేయగలరని కూడా ఆయన చెప్పారు.

మధ్యప్రాచ్య రక్షణ పథక వివరణ

ఈ సెలవులలో ప్రయాణ చార్జీలే ఆమ్‌స్టర్‌డామ్ బ్రస్సెల్స్, ఫ్రాంక్‌ఫర్ట్, జెనీవా, మ్యూనిచ్, నీస్, వారెస్, రోమ్, వియెన్నా, జూరిచ్ లకు కూడా వర్తిస్తాయి హాంబర్గ్, మిలియు లిస్బన్ లకు కూడా ఇట్టి సెలవులలో ప్రయాణ చార్జీలు గలవు.

యూరప్‌కు సెలవులో పోను మాత్రం ప్రయాణ చార్జీలు 1951 డిసెంబరు నుండి 1952 ఫిబ్రవరి (ఈ సెలతో సహా) వరకు వర్తిస్తాయి పశ్చిమ భాగాలకు సెలవులో రాను పోను ప్రయాణ చార్జీలు 1951 అక్టోబరు నుండి 1952 ఫిబ్రవరి వరకు, తూర్పుభాగాలకు 1952 మార్చినుండి 1952 మే (ఈ సెలతో సహా) వరకూ వర్తిస్తాయి.

FLY "B·O·A·C" QANTAS

బి.ఓ.ఏ.సి. మరియు కాంటాస్ ద్వారా విమాన ప్రయాణంచేయండి

బి. ఓ. ఏ. సి. వారు నియమించిన మీ స్థానిక ఏజెంటుద్వారా బుక్ చేసుకొండి సలహా, వివరాలు తెలుపుటకుగాని, అరు ఖండాలకూ బుక్కింగుకు గాని, అతడు మీ వద్ద ఆదనంగా పొమ్మ పుచ్చుకోడు. లేక బుక్కింగుకు – బి. ఓ. ఏ. సి. ది టాక్ మహాల్ హోటల్, బొంబాయి, టెలిఫోన్ 35815,36147,36215.

కాంటాస్ లిమిటెడ్ ఏడ్ సేస్ లిమిటెడ్ లో చేరిన ప్రతిష్ఠిత ఓవర్ సీస్ ఏడ్ సేల్స్ కార్పొరేషన్

ఆంధ్రరాష్ట్ర స్థాపన

నెహ్రూకు విశ్వనాథం గారి ముసాయిదాబిల్లు

మద్రాసు, నవంబరు 9 "ప్రత్యేక కాంగ్రెస్ రాష్ట్రం ఏర్పడాలని మీరు ఒప్పుకొనేపక్షాన అది ఎంత త్వరగా ఏర్పడితే అంతేమంచిది." అని రాష్ట్ర నిర్మాణం ఎంతవరకు సాధ్యమో తెలియచేయగా నెహ్రూ నేటి విశ్వనాథం గారు ఆక్టోబరు 7వ తేదీనభారతప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూకు జరూరు లేఖను వ్రాశారు. ఆ లేఖ. "ఆంధ్రజిల్లాలలో ప్రజాభిప్రాయం ప్రత్యేక కాంగ్రెస్ రాష్ట్రం రాబోతున్నదని ప్రతీకలతో ఉద్రిక్తమై ఉన్నది సీతారామ స్వాములవారి ఉపవాసం వల్లను, వినోబా భావేగారు తాము గూడా ఇంగుకోసం ఉపవాసం చేయగలమని చెప్పిన మాటవల్లనూ ఈ విషయం బాగా ముఖ్యం అవుతేమే గాక అగత్యంగూడా అవుతుంది. గనుక మీరు ఆంధ్రదేశంలో పరిస్థితి తెలుసుకోవలసినంటే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం వారిమాటమీద బాధ్యత ఆంధ్రులల్లో 100 కి 99 మంది కన్న పైనే పై సంఘాభిప్రాయంతో ఏకీభవించడం లేదు. అందువలన చిత్తచిత్తం రాష్ట్ర నిర్మాణాన్ని గూర్చి నేనేవ్రాసి ఇందులో పంపిస్తున్నాను. మీరు కొద్ది నిముషాలు పాటు తీరిక చేసుకొని అది దూరపిలుపులయితే ఆంధ్రులకు ఏవిధంగా తృప్తికలిగేది మీకు తెలుస్తుంది

అందులో నేనేప్పిన గడువు తేదీలు వగైరాకు ఎన్నికలతో నివి. తింగేగు అయినప్పటికీ 1952 ఏప్రిల్ 1వ తేదీకి ఆంధ్రులకు స్వరాష్ట్రం రాదేమను. మేము అడిగేది గుర్తుపెట్టుకొనేదైనా గాదా విషయాలకు మధ్యవర్తిత్వం ఒప్పుకుంటూనే ఉన్నాం అయితే అడ్డు చెప్పేవాళ్ళమాట కేవలం మణి ఉండాలన్నది మేము అంగీకరించము. వారుగూడా మధ్యవర్తిత్వానికి ఒప్పుకుతీరాలి.

వేరేరాష్ట్రం ఏర్పడాలని మీరు ఒప్పుకుంటే అది ఎంతత్వరగా ఏర్పడితే అంతేమంచిది. అక్టోబరు 22-వ మద్రాసు శాసనసభ సమావేశం కావన్నది. గనుక మద్రాసు శాసనసభ వారి అభిప్రాయం తెలుసుకోవలసిందిగా మీరు రాష్ట్రపతినివంటనే అడిగవలెను. నా ముసాయిదాను పురస్కరించుకుని మీరు ఒకబిల్లును ఆక్టోబరు చివరిలో, నవంబరు మొదటివారానికో తీసుకురావచ్చును. ఇదిచాలా జరూరైన విషయమని తెలుకు మరోసారి నువివిచేసుకుంటున్నాను. దీనికి పరిష్కారం అవసరం. ఇది కొలవరణాన్ని జల్లదు.

బిల్లు ముసాయిదా

ఉపక్రమణిక- ఆంధ్రరాష్ట్రనిర్మాణం అగత్యమైనందున, భారతి రాష్ట్రపతి యీ సందర్భాన శాసనప్రస్తావన అవసరమని సిఫార్సుచేసినందున యీ క్రింది శాసనం చేయబడింది.

కేరు-(అ) ఈ చట్టాన్ని ఆంధ్ర రాష్ట్ర నిర్మాణచట్టం అనవచ్చును.

(ఆ) ఇది వెంటనే అమలుకువచ్చును.

నిర్వచనం- (1) 'నిర్ణీతతేదీ' అనగా 1-4-1952.

(2) రాజ్యాంగం అనగా భారత రాజ్యాంగం.

(3) రాష్ట్రపతి అనగా భారత రాష్ట్రపతి.

(4) షెడ్యూలు అనగా భారత రాజ్యాంగానికి అనుబంధించిన షెడ్యూలు (సందర్భంలో అన్యథా తేలినపు

(5) 'ట్రిబ్యునల్' అనగా యీ చట్టంప్రకారం నియమింపబడిన మధ్యవర్తి పరిష్కారసంఘం.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం

(అ) నిర్ణీతతేదీ ఏప్రిల్ ఒకటవ తేదీ పందొమ్మిదివందల 52 సంవత్సరం నుంచి.

(1) శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం, బళ్ళారి జిల్లాలోని బళ్ళారి, ఆదోని, రాయదుర్గం తాలూకాలు,

(2) ఈ చట్టంలోని కలతనిబంధనప్రకారం నియమింపబడే మధ్యవర్తిత్వ సంఘం తీర్పుప్రకారం నిర్ణీత తేదీలోగా ఆంధ్రరాష్ట్రానికి చేర్చవలసిన నిర్ణయం తుద్యే ఇప్పటి మద్రాసు రాష్ట్ర ప్రాంతాలూ, ఇవి ఆంధ్ర రాష్ట్రం కాగలవు

(ఆ) ఆంధ్ర రాష్ట్రం మొదటి షెడ్యూలులోని మొదటితరగతి రాష్ట్రాలలో ఒకటి కాగలదు.

(ఇ) శేషం మద్రాసు రాష్ట్రం అనే పేరుతో ఉండగలదు.

గవర్నరు నియామకం

నిర్ణీత తేదీనుంచి రాజ్యాంగాన్ని అనుసరించి నియమితుడయ్యే గవర్నరు ఒకరు ఉండగలరు

శాసనసభ

(అ) ఆంధ్రరాష్ట్రానికి ఒక శాసనసభ, ఒక చట్టసభ ఉండవలెను

(ఆ) నిర్ణీత తేదీలోపల మధ్యవర్తి సంఘం వారు నిర్ణయించినంతమంది సభ్యులు ఉండగలరు

(ఇ) మళ్ళా ఎన్నికలు జరిపేవరకు 51-52 ఎన్నికలలో మద్రాసు శాసనసభకు ఆంధ్ర రాష్ట్ర జిల్లాలనుంచి ఎన్నుకోబడిన శాసనసభ్యులే ఆంధ్ర రాష్ట్రశాసనసభ సభ్యులుగా ఉండగలరు.

ఎన్నికల వ్యయం

[illegible] ఎన్నికలకు ప్రభుత్వానికి సూచనలు 10 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వేయబడింది ఇంగులో దాదాపు సగంవోటర్ల పట్టీలు తయారు చేయడానికి సరిపోయి ఖర్చవుతుంది బాలెట్ పెట్టెలు, బాలెట్ కాగితాలు, వాటి రవాణాలకు ఎంతో లేదన్నా మొత్తంలో ఎనిమిదవంతు ఖర్చవుతుంది అసలు ఎన్నికల నిర్వహణకు తగినట్లే ఖర్చుకూడా తక్కువగా ఉండిపోగలదు

పార్టు బి-రాష్ట్రాలకు సంబంధించి వంతి నూనుకు ఎన్నికల ఖర్చులన్నీ పూర్తిగా కేంద్రప్రభుత్వం మీదనే పడతాయి పార్టు ఎ-, పార్టు బి-రాష్ట్రాల విషయంలో మాత్రం ఎన్నికల అదనపు ఖర్చులలో- రాష్ట్ర ప్రభుత్వాలలో ఇప్పటికున్న ఎన్నికల వ్యవస్థల ఖర్చుపోను మిగతా ఖర్చు- సగం కేంద్రమూ, సగం రాష్ట్రాలూ భరిస్తాయి.

ఎన్నికల్లో కేంద్రంబాధ్యతి ఖర్చులు భరించడంతోనే తీరిపోగు. అదనపేర్చి పలపనిన పనులు చాలా ఉన్నాయి ఎన్నికల పరిమాణాన్ని గురించి, ఎన్నికలు నడిచే విధానాన్ని గురించీ వోటర్లకు తెలియు చెప్పవలసిన బాధ్యతి దానిపైన ఉంది వోటర్లలో 80 శాతంమంది అక్షరజ్ఞానం లేనివారు. పైగా పార్టు బి-, సి- రాష్ట్రాల్లో చాలా వాటికి అసలు ఈ ఎన్నికలనేవే పరిజ్ఞాత్త, రాజకీయ సమస్యల విషయమై వోటర్లకు తెలియజెప్పవలసిన పూచీ అభ్యర్థులకూ, ఆయా పార్టీలకూ వదలిపెట్టినా, పోలింగువిధానాన్ని గురించీ, యెన్నికల నిర్వహణనుగురించీ తెలుకుగల హక్కులూ బాధ్యతలవిషయమై వోటర్లకు ప్రభుత్వం కొంతకుకొంత తెలియజెప్పవలసి వుంటుంది ఇందుకుముఖ్య సాధనాలు, సినిమాలు రేడియోలు.

ఈ సంవత్సరారంభంలో రేడియో, సమాచార మంత్రిత్వర్గంలోని ఫిలింశాఖవారు 'హక్కులు, బాధ్యతలు' అనే పేరట వోటర్ల విధులనుగురించి ఒక ఫిలింతయారుచేశారు 'కార్యాచరణకు దిగిన ప్రజాస్వామికం' అని ఇంకొక ఫిలిం ఇంగ్లీషులోనూ, యింకొ ఎనిమిది భారతీయ భాషల్లోనూ తీశారు. దీనిని ఈ నెల 16-వ తేదీనాడు విడుదలచేస్తారు.

దాదాపు 50 నెలలుగా ఆలిండియా రేడియోగూడా ఎన్నికల విషయమై ప్రజలకు పరిజ్ఞానం కలిగించడానికి యూనిట్ కేంద్రాలనుంచి కూడా చాలా కృషిచేస్తూవుంది. ఎన్నికల విషయాలపై ఎకలపనుగూల మీదా పత్రికలచేత ఉపన్యాసాలు చెప్పిస్తున్నారు సభాభ్యర్థులూ యీ మధ్యన ప్రసంగాలు వినిపిస్తూనుండడంవల్ల పల్లె జనానికికూడా ఇవి చాలా ఉపయోగపడుతున్నాయి

ఇలకొక, టెలివిషన్, సమాచార మంత్రిత్వర్గంవారు యీ రెండు ఎన్నికలను గురించి త్రిగలలో ఒక చిన్నగ్రంథం కూడా ప్రకటింపబోతున్నారు

ఎన్నికల సమయంలో అదనంగా అంతి, తిపాలా, టెలిఫోనుపోకర్యాలు కల్పించడానికి తింతితిపాలా శాఖవారు తగినయేర్పాట్లు చేస్తున్నారు.

టపామాలంగా వోటు చేయవలసిన వోటర్లకు పర్విసి తివాలా బిలిలంటించిన బాలెట్ కాగితాలు సంపుతారు అంటే ఆ తిపాలా ఖర్చు ప్రభుత్వం వారెభరిస్తారన్నమాట. ఎన్నికలకు సంబంధించిన కొగితి పత్రాలు రవాణా చేయవలంటే ప్రత్యేక శ్రద్ధా వస్తులు చూపడానికి తింతి తిపాలాశాఖవారు నిశ్చయించుకున్నారు. నామకొరమైన రుసుము వసూలించి ప్రతి పోస్టాఫీసు వద్దా ఒక్కొక్కటి చొప్పున తిము నియోగ జక వర్గంలోని అన్ని ఆఫీసులలోనూ రెండు వేలపాటు పోస్టర్లు అతికించి పెటడానికి అభ్యర్థులకు అవకాశమివ్వబడింది

అభ్యర్థులకూ, పత్రికలకూ ఎన్నికల సమయంలో ప్రత్యేక టెలిఫోను సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు.

ఎన్నికలు నిర్వహించే విషయంలో ఆయా అధికారులందరూ పూర్తి నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారు. హార్దుమీరి పడిచిన వారిపై గట్టి చర్య తీసుకోబడుతుందని హెచ్చరిక గూడా చేయబడింది

అభ్యర్థులుగాని, వారి ప్రతినిధులుగాని అవినీతి దర్యలకు దిగరాదనీ, దగితే అ ఎన్నిక అంతా చెల్లకుండా చేయబడుతుందనీ విశదం చేయబడింది ఇటువంటి తెప్పలు చేసేవారూ, వారికి సద్దిస్తూ ఇచ్చేవారూ కూడా శిక్షార్హులవుతారు. జరిమానాలకు జరిమానాలూ పడతాయి. కారాగార వాసానికి కారాగార వాసమూ లభిస్తుంది.

మొత్తంమీద ఎన్నికలను సవ్యమైన పద్ధతిలో సక్రమంగా నిష్పక్షపాతంగా నడిపించడానికి ప్రభుత్వంవారు అన్ని విధాలా గట్టికట్టుబాట్లు చేస్తున్నారు.

మంత్రులు

(అ) నిర్ణీత తేదీ అనంతరం యథాశాస్త్రంగా ఆంధ్ర రాష్ట్ర గవర్నరు మంత్రివర్గాన్ని ఏర్పరచగలరు.

(ఆ) పైవిధంగా మంత్రివర్గం ఏర్పడేవరకు మంత్రులకు ఉండే అధికారములన్నీ గవర్నరుకే ఉండగలవు.

హైకోర్టు

ఇప్పటి మద్రాసు హైకోర్టులోని జడ్జీలు ఎవరు ఆంధ్రరాష్ట్ర హైకోర్టులో పనిచేయుటకు ఇష్టపడతారో వారితో ఆంధ్ర హైకోర్టు నిర్ణీత తేదీ నుండి ఏర్పడగలదు. రాజ్యాంగాన్నిను సరించి అవసరాన్ని బట్టి ఇతర జడ్జీల నియామకం జరగవచ్చును.

మధ్యవర్తి సంఘం

ఈ శాసనం మంజూరైన మీదట యథాశీఘ్రముగా అయిదుగురు సభ్యులతో ఒక మధ్యవర్తి సంఘాన్ని భారతిప్రభుత్వం నియమించాలి. సదరు సంఘంవారి అజ్ఞాయిషీలో పనిచేయుటకు అవసరమైన ఉపసంఘాలను గూడా నియమించాలి.

(ఆ) మధ్యవర్తి సంఘ అధ్యక్షులు సుప్రీంకోర్టు జడ్జీలలో ఒకరు గా ఉండాలి. ఒక సభ్యుడు అక్కౌంటెంట్ జనరల్ ఉండాలి మిగిలిన వారు భారతిప్రభుత్వంలోగాని, మంత్రులుగాను, లేదా, విఖ్యాతులైన అడ్వొకేట్లయినా అయి ఉండాలి అయితే సంఘంలోగాని ఉపసంఘాల్లోగాని తెలుగువారు, ఆరవవారు, కన్నడవారు, మళయాలీలు, ఒడ్డులు ఉండరాదు.

మధ్యవర్తి సంఘంవారి విధులు

ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం వలన వచ్చే వివాదలలో ఆంధ్రుల హక్కులగూర్చి దానికి విరుద్ధంగా ఇతరులు చెప్పే ఆక్షేపణల గూర్చి మధ్యవర్తి సంఘంవారు విచారణ జరిపి ఈ ముఖ్య విషయాలన్నిటిని పైన పరిష్కారం ఇవ్వాలి

(1) ఆస్తి అప్పుల పంపకం. (2) ఉద్యోగుల పంపకం (3) ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాల ఆర్థిక తిగాదాల పరిష్కారము, ఈ చట్టం 8 (అ)క్రింద చేర్చవలసిన అదనపు ప్రాంతాలూ, నిర్వచనమూ, తాత్కాలిక ఏర్పాట్లు ఇతర చేటీలు.

ఈ గడువు తేదీలను పరిష్కార సంఘంవారు గమనించాలి ఆంధ్రుల హక్కులకు, అంగుకు ఇతరుల ఆక్షేపణలకు, గడువు తేదీ 31-12-51 తిగాదాలవిచారణ26-1-52నుంచి 28-2 52 వరకు పరిష్కర్తల తీర్పు రావలసిన తేదీ 15-3-52.

రాష్ట్ర ప్రకటన

ఆంధ్రరాష్ట్రంలో చేరవలసిన ప్రాంతాలను నిర్వచిస్తూనూ, ఆంధ్ర రాష్ట్రానికి వచ్చే హైడ్ క్వార్టర్సు స్థిచ్చందులు చేర్చను హైకోర్టు జడ్జీల చేర్పు తెలుపుతూనూ 30-3-52 తేదీన ప్రకటన రావాలి

నిర్ణీత తేదీకిముందు ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వానికి తిజస్యాన్యాయ అధికారులు ఇవ్వబడతారు

రేడియో

నవంబరు 13 మంగళవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వలె 7 30 ప్రార్థనము వలెనే ప్రసారము॥

మ॥ 12 30 మధ్యమిక పాఠశాలల విద్యార్థులకు హిందీవారము సైద్యోపకరణములు సూర్యదర్శన ప్రసంగం బి పి రంగారావు 1 మద్రాసు (బి) వలె 1-30 మద్రాసు (ఎ) వలె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వలె 2-15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు కవితాస్వాదనము రసము ప్రసంగం రాజ సుబ్రహ్మణ్యం సంగీత రచనా రీతులు రాగమాలిక ప్రసంగం 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నగరముల గాథలు తిరుపతి ప్రసంగం బి వెంటరామయ్య బి బృందగానము ప్రఖ్యాత దుర్గములు వెలూర్ దుర్గము ప్రసంగం వి వెంకట్రామయ్య

సా॥ 5 30 పి సుధీర 5-50 వంకమామిడి పీరరామవయ్య వయొలిన్ 6-10 సాంకేతిక ప్రకటనలు వాతావరణము 6 20 గీతమంజరి (రి) జెబవాడ రాజారత్నం 6-30 గ్రామసీమల కార్యక్రమం వ్యవసాయగోష్ఠి రచన నిర్వహణ ఎస్ వి ఎస్ నరసింహమూర్తి నరసెకిందరి జాన పదగీతం విశేషాలు ప్రకటనలు తరువాత వాతావరణము 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమల కార్యక్రమం గోష్ఠిగానము 7-30 హిందీగీతికలు 7 45 చిత్రవాణి (రి) సమాజ ప్యారీజీతి. మేలా దోరాస్. పిగ్రిత వింగర్ కె పి. సుధీర 8 30 వంకమామిడి పీరరామవయ్య వయొలిన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 ఆంగ్లమున ప్రశ్నోత్తరముల కార్యక్రమం 9-30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ॥ 7 ప్రార్థనము 7-30 బిలూర్ కృష్ణన్ కి ఆంగ్లమున వా॥

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు తమిళమున 1 మహిళామండలి కిలయేయరోడా తరంగం శ్రీ చరిత్రము ప్రాచీనక్రీట్‌లో ప్రసంగం ఎం సుధీర వయొలిన్ పై వాద్య సంగీతం కావ్యపఠనము 1-34 గీతమంజరి (రి) 1 40 హిందీలో వా॥ 1-40 ఫిలిం సంగీతం (రి) 2-10 (బి) వలె 2-15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు తమిళమున 4-30 పాశ్చాత్య సంగీతం (రి)

సా॥ 5-30 ఎన్ రాజం వయొలిన్ 6 ఆంగ్లమున వా॥ 6 10 సాంకేతిక ప్రకటనలు వాతావరణము 6-20 పెంగోల గంగాధరన్ 7 చిత్రవీణ (రి) జ్ఞానసుందరి, ప్రసన్న, ఎన్‌పీలదా, దులారీ 7-30 తమిళమున ప్రసంగం 7 45 మణ్నార్‌గుడి కె పాపితి అమ్మాళ్ గోటు వాద్యం తిరువనంతపురి 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీ పాఠము 9-30 (బి) వలె 10 వాద్య సంగీతం (రి) టి చౌడయ్య వయొలిన్ ఆర్. ఎస్ తంపి వీణ టి ఎస్ స్వామినాథపిళ్లై వీణపై టి. ఎస్ నటరాజసుందరం నాదస్వరం 10-30 ముగింపు

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (రి) టి. వి వసంతకమలా రైలావనాథన్ 7-30 (ఎ) వలె

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు 1 గీత మాలిక 1 30 ఆంగ్లమున వా॥ 1-40 ఫిలిం సంగీతం (రి) 1-50 తెలుగున వా॥ 2 పొరంగి విలయ విద్యార్థులకు 2-15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు

సా॥ 5-30 (ఎ) వలె 6 20 ఆనందకుమార్ శకశోవన్ (రి) 6 30 గ్రామసీమల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమల కార్యక్రమం 7-30 శాస్త్రపఠ గ్రంథములు ప్రసంగం ఎం. వి. నరసింహస్వామి 7.45 (ఎ) వలె 9-15 తమిళమున నాటక 9 30 పి ఎస్ రాజరత్నం 10 (ఎ) వలె 10-30 ముగింపు.

హైద్రాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష 7-20 ఎ. ఆర్ వెంకట్రామన్ 7 50 గీతమంజరి (రి) 8 ఆంగ్లమున వా॥ 8 15 శాస్త్రీయ సంగీతం 8-30 అజీజ్ అహమ్మద్ ఖాన్ కె-ఎస్ మలహార్‌రావు.

మ॥ 12-30 జనవరి (రి) 1 ధ్రాత్రి 1-10 సంగీతమధ 1-20 వీణ 1-30 ఆంగ్లమున వా॥ 1-40 కదంబం (రి) 1-50 తెలుగున వా॥

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 సాంకేతిక ప్రకటనలు 6-20 హిందీ కార్యక్రమం 6-30 రామప్రసాద్ 6 45 గ్రామసీమ గీతావళి పి. లీల 7 తెలుగున వా॥ 7. 15 గ్రామసీమ శ్రీమతి అనారోగ్యం ప్రహసనమను ఏకీతుగనను రామదాసు కీర్తన విశేషాలు మార్కెట్ ధరలు వాతావరణము 8-15 ఎన్నికల విభాగము ప్రసంగం 8-30 మలహార్‌రావు 8 40 అజీజ్ అహమ్మద్ ఖాన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9 30 ఎం. సీతారామనుజాతారి 10-15 ముగింపు.

రేడియో లైసెన్సులు

తపాలాబిళ్లలు తీసుకోరు

న్యూఢిల్లీ, నవంబరు 9: రేడియో లిసెన్సులు 1951 డిసెంబర్ 1 నుంచి పోస్టాఫీసులలో పొమ్మనరూ తీసుకోబడతవి. కాని, తపాలాబిళ్లల రూపంలోనూ, పోస్టల్ ఆర్డర్ల రూపంలోనూ తీసుకోబడవని తంతి తపాలాశాఖ డైరెక్టర్ జనరల్ ప్రకటించారు.

హైదరాబాదు విభజనకు వెల్లోడీ ప్రాతికూల్యం

సికిందరాబాదు, నవంబరు 9 హైదరాబాదు ముఖ్యమంత్రి వెల్లోడి గారు నిన్న టిడినం సంగారెడ్డిలో ఒక సభయందు మాట్లాడుతూ "ప్రజలుసరక విభజన ప్రమేయ ప్రస్తావాలు మానివేస్తే సంస్థానానికి ముందు ముందు మంచిరోజులున్నాయి. సంస్థాన విభజన సంస్థాన ప్రజల యోగక్షేమాలకు భంగకరం" అని చెప్పారు.

బొంబాయిలో పగటి చుక్క

బొంబాయి, నవంబరు 10: మిట్టమధ్యాహ్నం వేళ బొంబాయిలో నిత్య మేకటి ఆకాశంలో కన్పించింది పోర్టుప్రాంతంలో చాలామంది కచ్చేరీలలో పనిచేసే ఉద్యోగులు బయటికి వచ్చి స్వప్నంగాచూచారు. ఇటువంటి దప్పుడూ చూడలేదని వృద్ధులుకూడా అన్నారు కాని యీ నక్షత్రములు ప్రతియు ఒక్కొక్కప్పుడు పట్టపగలే కన్పించడం సామాన్యమన్ని కొలాబా నక్షత్రశాల అధికారులు తెలియజేశారు. ఈ విధంగానే నవంబరు 5 వ తేదీన కలకత్తాలో కన్పించింది.

సెంట్రల్ రైల్వే

మీకు మైన ప్రకటన

1951 నవంబరు 5-వ తేదీ నుండి పి. ఎ. పి., సైజాంపేట్, సికింద్రాబాద్, ధోల్పూర్, స్టేట్ రైల్వేల విలీనీకరణతో సెంట్రల్ రైల్వే పరిధిలో యాత్రికులకు దీనివల్ల తెల్పవలసిన విషయములను సంబంధించిన విషయములు పరిపాలన సౌకర్యార్థి దీనిక తెల్పవలసిన అధికారులకు పంపబడినవి —

ఇంజనీరింగ్ - చీఫ్ ఇంజనీరు, సెంట్రల్ రైల్వే, బొంబాయి

ట్రాన్సుపోర్టు సర్వీసు - చీఫ్ ట్రాన్సుపోర్టు మేనేజరు, సెంట్రల్ రైల్వే, బొంబాయి

కమ్యూనియల్ - చీఫ్ ట్రాఫిక్ మేనేజరు, సెంట్రల్ రైల్వే, బొంబాయి

మెకానికల్ - చీఫ్ మెకానికల్ ఇంజనీరు, సెంట్రల్ రైల్వే, పరేల్, బొంబాయి

స్టోర్సు - కంట్రోలరు ఆఫ్ స్టోర్సు, సెంట్రల్ రైల్వే, పరేల్, బొంబాయి

మెడికల్ - ప్రిన్సిపాల్ మెడికల్ & హెల్త్ ఆఫీసర్, సెంట్రల్ రైల్వే, బైకుల్లా, బొంబాయి

అకౌంట్సు - సెంట్రల్ అడ్వైజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, సెంట్రల్ రైల్వే, బొంబాయి.

బొంబాయి 5-11-51. | హెచ్ పి హీరా జనరల్ మానేజరు, సెంట్రల్ రైల్వే

సెంట్రల్ రైల్వే

జి. ఐ పి, ధోల్పూరు, స్టేటు, సింధియా స్టేటు, సైజాంపేటు రైల్వేల విలీనీకరణతో పరుగులు పారెట్టు సమయపట్టిక వగైరాలను గురించిన పరిహారపు క్లెయిములును, రీఫండ్లకు క్లెయిములును దీనివల్ల తెల్పిన విధముగ వ్యవహరింపబడును

(1) మునుకటి జి ఐ పి ధోల్పూరు స్టేటు, సింధియా స్టేటు రైల్వేలలోని స్టేషన్లకు బుక్ చేయబడిన ట్రాఫిక్‌కు సంబంధించిన క్లెయిములు విక్టోరియా టెర్మినస్ వద్ద చీఫ్ ట్రాఫిక్ మానేజరు ఆఫీసులో వ్యవహరింపబడును

(2) మునుకటి సైజాంపేట్ రైల్వేలోని స్టేషన్లకు బుక్ చేయబడిన ట్రాఫిక్‌కు సంబంధించిన క్లెయిములన్నియును డెప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మానేజరు, సెంట్రల్ రైల్వే, సికింద్రాబాదుకు పంపవలెను.

హెచ్ పి హీరా,
జనరల్ మానేజరు.
బొంబాయి, 5-11-1951

కంపోస్టు ఎరువు అమ్మకపు నోటీసు

విజయవాడ మునిసిపాలిటీ

స్వామీ సీతారాం రాయలసీమ పర్యటన

బళ్లారి, నవంబరు 8. స్వామీ సీతారాంగారి రాయలసీమ పర్యటన బళ్లారి జిల్లాతో ప్రారంభమైంది. మీగు తిమ అనుచరులతో మున్న 4 వ తేదీన యిటికి వచ్చారు. రైలు దిగగానే ప్లాటు ఫారం మీద స్థానిక ప్రజలు స్వాగతి మిచ్చి పూలదండలు వేశారు. సాయం కాలం సాంబమూరి మైదానంలో యస్. ఆర్ గోపాలశెట్టిగారి అధ్యక్షతన జరిగిన రెండు సభలలోనూ స్వామీజీ మాట్లాడారు. నేతి వంకటాచలపతి మాదే నారాయణరావు గారలు సర్వోదయ సిద్ధాంతములను వివరించారు. స్వామీజీ ప్రసంగిస్తూ, భాషా ప్రయుక్త రాష్ట్రాంధ్రోద్యమ గతి అర్ధ శతాబ్దపు చరిత్రను వివరించి, మాతృభాషలో పరిపాలనాధి వ్యవహారములు జరిగినప్పుడు ప్రజలకు సంపూర్ణ స్వాతంత్ర్యములభించినట్లగునని అన్నారు. స్వామీజీకి బళ్ళారి పౌరులు సన్మాన పత్రమును సమర్పించారు.

ఆంధ్రరాష్ట్ర ఆందోళన ఎక్కువైన కొద్దీ ఆంధ్రుల సహజ హక్కులను, ముఖ్యముగా సరిహద్దు ప్రాంతాల విషయంలో వదలకుండ పలకి వచ్చు నేమో అన్న సందేహమునకు యిసాగోష్ఠి సందర్భంలో స్వామీజీ సమాధానం చెబుతూయిలా అన్నారు:

"వివాదాంశములన్నీ పునః పంచాయితీద్వారా నిర్ణయింపబడును. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రి మీర్చడిన పిదప తెలంగాణా వికృతిపై అంతర్రాష్ట్రి సమస్యగా ఆందోళన చేయబడును గాన, త్వరలో అప్పుడు తెలంగాణా ఆంధ్ర రాష్ట్రములో చేరుటకు వీలవును, ఉమ్మడి మద్రాసు రాష్ట్రము భాషా ప్రయుక్తంగా విభజింపబడిన దక్షిణ భారతమునకు కేంద్రములో బలముతగ్గనను భయము సమంజసమైనది కాదు. ప్రస్తుతం కేంద్రములో కొందరిక్యక్తుల అండగా, ఆంధ్రేతరులకు బలము అసమంజంగా ఎక్కువగా ఉన్నవి. ఆంధ్ర రాష్ట్రి మీర్చడినచో, యీ దుర్గతి తొలగి ఆంధ్ర నాయకత్వము వకుగూడా కేంద్రంలో తగు స్థానము లభించగలదు.

హోసపేట

స్వామీ సీతారాంగారు, నేతి బలపతి, మాదే నారాయణరావు, పూడి పెద్దిసుబ్బారావుగార్లతో కలసి బళ్లారి నుండి యీ 6 వ తేదీన యిటికి వచ్చారు. వారివంట యస్. రాజగోపాలశెట్టిగారు గూడా వచ్చారు. తుంగభద్రాప్రాజెక్టు నిర్మాణమును, హంపీశిథిలాలను దర్శించారు. సాయంకాలం మునిసిపల్ మైదానములో బహిరంగసభ జరిగింది. స్వామీజీ, సర్వోదయ సిద్ధాంతములను గురించి భాషా ప్రయుక్త రాష్ట్రములు నిర్మాణంవల్ల ప్రజలకు ఒకగూడెడి మేలును గురించివచ్చేఎన్నికలలో ఓటర్ల కర్తవ్యాన్ని గురించి విపులముగా ఉపన్యసించారు. (స్వ. వి.)

ఆదోని

స్వామీ సీతారాం ప్రభృతులు యీ 7వ తేదీన యిటికి వచ్చారు. సాయంకాలం 7 గం॥లకు మునిసిపల్ మైదానంలో కలుడేకుంట వారాయణ రెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగింది. బళ్ళారి జిల్లా ఆంధ్రసంఘ కార్యదర్శి కె. సి. తిమ్మారెడ్డిగారు, కె యల్. యస్. సోమయాజులుగారు స్వామీజీని పత్యుల కెరుక పరచారు. స్వామీజీ భాషా రాష్ట్రాల అవశ్యకతను గురించి, సర్వోదయా సిద్ధాంతాలను గురించి ఉపన్యసించారు.

రాయదుర్గం

స్వామీ సీతారాంగారు నేతి బలపతి బళ్ళారి రాజగోపాల శెట్టి ప్రభృతులతో కలసి, ఈ 7 వ తేదీన యిటికి వచ్చారు. పట్టణ కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ ఆనూరి ఓబళాచార్యులగారి అధ్యక్షతన సభ జరిగింది. బళ్ళారి జిల్లా ఆంధ్రసంఘ కార్యదర్శి కె. సి. తిమ్మారెడ్డిగారు, కె యల్. యస్. సోమయాజులుగారు స్వామీజీని పత్యుల కెరుక పరచారు. స్వామీజీ భాషా రాష్ట్రాల అవశ్యకతను గురించి, సర్వోదయా సిద్ధాంతాలను గురించి ఉపన్యసించారు.

రాజమండ్రిలో పిల్లల అపహరణ

రాజమండ్రి నవంబరు 9. ఇచట కొద్దిరోజులుగా కొందరు ముష్కరులు పిల్లలను అపహరిస్తున్నట్లు తెలియవచ్చింది ఈ రోజు తేదీన పట్టణమిడిల్ స్కూలు విద్యార్థి (11యేండ్ల వయస్సు) గోగాబరిగట్టు సమీపాన ఉన్న చాకలివాని యింటికి వెడుతుండగా, మార్గమధ్యంలో అతనిని అపహరించారు. దీనుకగా ఒకడు వచ్చి ఆ పిల్లవాని కండ్లుమూసి తినుబండారంలాంటియేదో అతని నోట్లో పెట్టాడట పిల్లవానికి స్పృహ తప్పిపోగా, అతనిని గోనె సంచిలో మూసి గ్రైల్లో వేసుకొని వెళుతున్నాడట. ఇంతలో అతనివద్దకి పోస్టుకవెళ్ళు వచ్చి బస్తాలో ఏమున్నదేమో సన్న అనుమానంతో గోనె సంచి తెరచి చూపించమని అడిగాడు. ఆసంచి తెరవగానే, అప్పటికి స్పృహ తెలిసిన ఆ పిల్లవాడు బయటకు వచ్చాడు. ఆ పిల్లవానిని రాజమండ్రికి పంపించారు.

ఇప్పటికి 20 రోజులుగా యీ విధంగా పిల్లలను అపహరిస్తున్న వార్తలు వ్యాపించుటవల పట్టణంలో చాలా భీతి వహించి ఉన్నదని తలిదండ్రులు తమ పిల్లలను స్కూళ్లకు పంపడానికి వెరుస్తున్నారని రాజమండ్రి నుంచి మాకు ఒకరు వ్రాస్తున్నారు.

వి యస్. రావ్ అనే ఆయన యిలా వ్రాస్తున్నారు

"ఈ పట్టణంలో సుమారు 12మంది, పిల్లలను అపహరించే పనిలో నిమగ్నులై వున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికి 11 కేసులు పోలీసులకు రిపోర్టు చేయబడినవి. అనుమానంపై పోలీసులు బిచ్చగాండ్లను, సాధువులను పట్టుకొని పరీక్షిస్తున్నారు. ఈ భయానక వార్తలవల్ల వీధులలో పిల్లలెవరూ కన్పించడం లేదు.

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty Street, Madras

---

లక్కిరెడ్డి పల్లెలో కాపుసారా స్వాధీనం

ఇద్దరి అరెస్టు

కడప, నవంబరు 4. మద్య నిషేధ శాఖ సబ్ ఇన్‌స్పెక్టర్ యస్. సుబ్బరామిరెడ్డి, మున్న రాయచోటి తాలూకా లక్కిరెడ్డి పల్లెలో అనుమానాస్పదమైన అనేక ప్రాంతాలపై దాడి జరిపి యిద్దరు ముస్లింలవద్ద 50 సీసాల కాపుసారా వశపరచుకొన్నారు. ఇంకొక చోట 12 సీసాల సారాగూడా వశపరచుకొన్నారు. ఆ యిద్దరు ముస్లింలను అరెస్టు చేశారు. స్వ. వి.

ఆదోనిలో 160 ఊట, 16 గాలన్ల సారా స్వాధీనం

ఆదోని, నవంబరు 8: స్థానిక మద్య నిషేధ శాఖ సబ్ ఇన్‌స్పెక్టరు టి పెంచలయ్యగారు, వి. గణపతి మొదలియారుగారి సహాయంతో ఇన్నికొండలందు 160 గాలన్ల ఊట 16 గాలన్ల సారా స్వాధీన పరచుకొన్నారు. పట్టణంలో సారా విక్రయం చేయప్రయత్నించిన ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. యంత్రాలలోనుండి యిచటికి వచ్చే ఒక బస్సులో 4 గాలన్ల సారా పట్టుకొన్నారు. (స్వ. వి.)

రామగిరివద్ద ధాన్యంలారీ జప్తు

ధర్మవరం, నవంబరు 8. తాలూకా సప్లయి ఆఫీసరు హెచ్. యన్. ప్రకాశరావుగారు, అసిస్టెంటు తాలూకా సప్లయి ఆఫీసర్ సంజీవనాయుడుగారు క్రితంవారం యీ తాలూకా రామగిరివద్ద 32 బస్తాలవడ్లు 2 బస్తాల రాగులు, 9 బస్తాల కొట్టులు తీసుకొని వెడుతున్న ఒక లారిని పట్టుకొన్నారు. ధాన్యం రామగిరి రెడ్డి స్వాధీనము చేసినట్లు తెలియవచ్చినది. స్వంతవాడుక నిమిత్తం అనుమతిపొంది తిలుపుల గ్రామంవారు యీ ధాన్యం పట్టుకొని వెడుతున్నట్లు అయితే, యెన్నివేలయినా ఎంతధాన్యం కొన్నదీ వివరములు చెప్పనందున, బెల్లపాంతి మగుటచే రాత్రి రవాణా నిషేధింపబడిన రామగిరి నాగసముద్రం రోడ్డుమీదుగా యీ ధాన్యం రవాణా అవుతున్నందున పై అధికారులు పట్టుకునినట్లు తెలుస్తున్నది. పెనుకొండ తాలూకా బుక్కపట్టణం నుండి రామగిరి ప్రాంతమునకు పప్పులు తెచ్చి అప్పప్పలకు బగులు ఒకటిన్నర రెండురెట్లు ధాన్యంకొని బండికి 8 బస్తాల చొ॥ న పట్టుకొని వెడుతున్న 8 బండ్లమగూడా పై అధికారులు పట్టుకొన్నారు. (స్వ వి.)

వినయాశ్రమానికి చంద్రమౌళిగారి రాక

[మా ప్రత్యేక విలేఖరి]

తెనాలి, నవంబర్ 8. నేటి ఉదయం మంత్రిగారు కావూరులో శ్రీ సుమ్మల నాగయ్యగారింట అల్పాహారం స్వీకరించి, "వినయాశ్రమదంపతుల"ను చూడటానికి బ్రిల్లారు బేసిక్ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీ దశిక సూర్యప్రకాశరావు స్వాగతమిచ్చారు. శ్రీ బసవయ్య, శ్రీమతి దుర్గాంబను మంత్రిగారు కుశల ప్రశ్నలు వేశారు. బసవయ్యగారికి ఇంకా పూర్తి ఆరోగ్యం చిక్కలేదు. దుర్గాంబగారు బలహీనంగానే ఉన్నారు. ఇద్దరూ ఇప్పుడిప్పుడే ఇంటిపనులు చూసుకోగలుగుతున్నారు. బేసిక్ స్కూలును కావూరు దగ్గరకు మార్చాలని కొందరు ప్రయత్నిస్తున్నట్లు దుర్గాంబగారు తెల్పారు.

తర్వాత మంత్రిగారు ఇంటూరు వెళ్ళారు. శ్రీయుతులు కాట్రగడ్డ విశ్వనాథం, దంటు రాజగోపాలరావు మొదలైన పెద్దలు ఎదురువచ్చి స్వాగతమిచ్చారు. మంత్రిగారు హైస్కూలును సందర్శించారు. ఊళ్ళో పెద్దలు హైస్కూలుకు ఇంకా నాలుగుగదులు కావలసి ఉన్నదని, వాటిని కటిస్తున్నామని తెల్పారు. మంత్రిగారు హరిజనులవాడకు వెళ్లి వలుగుర్ని కలిసి వచ్చి—అంతా ఆ నియోజకవర్గంలో నిలబడుతున్న శ్రీ వెలిదోలు సీతారాయ్యగారు ఓట్లివ్వాలని కోరి, తెవాలికి వెళ్ళారు.

హిందూ మహాసభ కార్యదర్శుల సభ

మదరాసు, నవంబరు 9. మదరాసు ప్రాంత హిందూమహాసభల కార్యదర్శుల సమావేశం మదరాసు ఎస్ప్లనేడ్ 379 ఇంటివద్ద 14 తేదీ సాయంత్రం జరుగుతుందని శ్రీ శివానందతేజర్ ప్రకటించారు.

గౌ॥ పరమేశ్వరన్

తిరుపతి నవంబరు 9 మద్రాసు ప్రభుత్వ హరిజనశాఖామంత్రి గౌ॥శ్రీ. పరమేశ్వరన్‌గారు గతరాత్రి ఇక్కడ వచ్చి, తిరుమలకు వెళ్ళి యీ సాయంత్రం యిటలుండి వెళ్ళిపోయారు. (స్వ. వి.)

దేశంలో అల్లకల్లోలం జరగకుండావుండాలంటే కాంగ్రెస్‌కే మీ వోటు ఇవ్వాలి—శ్రీ గోపాలరెడ్డి

బ్రాడ్డీపేటూరు, నవంబరు 8. ఈ నాడ్లోల్లు పరిపాలనలో కాంగ్రెసు ప్రభుత్వాలు ప్రజలకు ఒరిగించిందేమున్న విమర్శకులకు గౌ॥గోపాలరెడ్డిగారు సమాధానం చెబుతూ, అనేక యిడుములకులోనై, అశేషత్యాగాలుచేసి, పారతంత్ర్యంనుండిదేశాన్ని విముక్తిచేసి అధికారంలోకి వచ్చినది లగాయతూ ఎన్నో ప్రజాభ్యుదయ కార్యక్రమాలను నిర్వహించగలిగిందనీ, వాటిలో ముఖ్యంగా పేర్కొనదగినవిజమీందారీరద్దు, మద్యనిషేధము, హరిజనోద్ధరణ, విద్యాభివృద్ధి కార్యక్రమాలని అన్నారు. కాంగ్రెసు మళ్లీ అధికారంలోకివస్తే అమలు జరపగల కార్యక్రమాన్ని వివరించారు.

మంత్రిగారు నిన్న సాయంకాలం సుందరాచార్లు క్లబ్బులో స్థానిక కాంగ్రెసుకమిటీ యాజమాన్యాన వి. తులసీబాయిగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఇలాఅన్నారు.

"మొట్టమొదటి సారిగా దేశవ్యాప్తంగా పరోక్షపద్ధతిని ఎన్నికలు జరుగబోవుతున్నవి. అన్నా లేకపోయినా, నిమిత్తం లేకుండా 21 సంవత్సరములు, అంతకు పైబడిన వారికి వోటింగు హక్కుంది. జస్టిస్‌పార్టీవారు రాజ్య మేలేటప్పుడు 100 కి ఇద్దరికే వోటింగు హక్కుంది 1937 సంవత్సరంలో 100 కి 14 మంది వోటర్లవల్ల ఎన్నుకోబడ్డారు. యిప్పుడు వోటర్ల పట్టిక ప్రకారం 100 కి 50 మందికి వోటింగు హక్కుంది. ఇంతే హెచ్చుమంది వోటర్లతో యేడెశేంలోనూ ఎన్నికలు జరగలేదు. ఎన్నికోటమంది కాంగ్రెసు వ్యతిరేకులో, ఎంతమంది అనుకూలులో, నూటికి ఎంతమంది వోటుచేసారో అన్న లెక్కలు ఎన్నికల అనంతరం తీసికొంటుంది. యీ ఎన్నికలు చాలా ప్రాముఖ్యమైనవి." కాంగ్రెసు ప్రభుత్వాలు నిర్వహించిన పనులనుగురించి రెడ్డిగారిలా అన్నారు.

మనకు స్వరాజ్యం శీఘ్రంగా లభించిందంటే వాయకత్వంలో ఉండే పట్టుదల, కాంగ్రెసువారు చేసిన త్యాగం మూలాన నే. ఆయోధులు, త్యాగమూర్తులు ప్రాణాలర్పించడం మూలంగానే రాజ్యం హస్తగతమైంది. 1947 సంవత్సరంలో పవిత్రమైన కాంగ్రెసు సంస్థ యింతి త్వరలోనే పనికిమాలిన సంస్థగా తయారైందంటే నమ్మదగిన విషయంకాదు. కాంగ్రెసువారు యిది వరలో స్వరాజ్యం తెస్తామని యెంతో పట్టుదలతో, త్యాగబుద్ధితో కృషిచేసి జయంపొందారో, అంతే పట్టుదలతో ప్రభుత్వంలో ఉండి ప్రజల సమస్యల్ని పరిష్కరిస్తారు. ప్రజల దీనపరిస్థితులు చక్కజేస్తామని కంకణంకట్టుకున్నారు కాంగ్రెసువారు.

పంచవర్ష ప్రణాళికను తయారు చేశారు. ప్లానుసరిగాయుందా, లేదా? దేశంలో ప్రజావసరము లేమిటి? ఎంత ఖర్చు అవుతుంది? ఎంత ఆదాయముంది అని అధికారంలో ఉన్నవారు పరిశీలన చేస్తున్నారు. పత్రికేసులు సౌభాగ్యవంతులైనవిగా కావాలని, అందుకొరకు 30 కోటి రూపాయలు నీటి పారుదల సౌకర్యంకోసం, 50 కోట్ల రూపాయలు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికోసం కర్చుచేయ దలచాము. ప్రస్తుతం 37 కోట్ల రూపాయలు ఆదాయాన్ని 60 కోట్ల రూపాయలకు పెంచాము దీనిని 100 కోటి వరకూ పెంచితేనే కొని ప్రజల గుర్భర్భస్థితులు తొలగవు. పల్లెలలో స్కూళ్లు ఆస్పత్రులు నిర్మించాలి. యీ అవసరాలు భర్తీచేయాలి. మద్యనిషేధంవల్ల 17 కోట్ల రూపాయల ఆదాయం ప్రభుత్వానికి తగ్గిపోయింది యీ లోటు భర్తీఅమ్మకం పన్నుద్వారా చేసుకున్నాము.

జమీందారీలు రద్దుచేసి, రైతులు కౌల్దారుచే ఎక్కువపన్ను భారాన్ని తగ్గించేము. యీ ప్రజలందరు మితిప్రదేశాల ప్రజల సౌకర్యాలను అనుభవిస్తున్నారు.

మద్యపాన నిషేధంవల్ల వచ్చినభర్తీ పూడ్చుకోడానికి వేసిన అమ్మకం పన్నును జమీందారులు, పర్తకుల వద్దనుంచి రాబట్టుచున్నాము. మద్యపాన నిషేధం తీసివేయడంవల్ల ప్రజా సామాన్యానికి మేము ఉపకారం చేసామని గర్విస్తున్నాం గతి చరిత్రలో యిట్టి సౌకర్యం యే ప్రభుత్వం చేసియుండలేదు.

హరిజనులకు మేము యితర జాతుల వారితో సమానమైన హక్కులు కలుగజేశాము. ఎంత, కొలంలోనుంచి బహిష్కరింపబడి ఏ మూలో యున్నవారికి స్వేచ్ఛనిచ్చాం. వారికి హాస్టల్సు పెట్టించి, యితర సౌకర్యాలు కలుగజేసి 1 కోటి 25 లక్షల రూపాయలు కర్చు పెడ్తున్నాము. యిది వరలో వీరికి నిధి పోగుచేయడానికి హరిజన సేవాసంఘం పూచీ వహించింది. యిప్పుడు ప్రభుత్వమే ఆ పూచీ వహిస్తోంది.

నిద్యకోసం ఎంతోసొమ్ము కర్చు చేస్తున్నాం ఎస్ ఎస్. ఎల్. సి. పరీక్షలకు ఒకలక్ష మంది విద్యార్థులు కూర్చుంటున్నారు. 7 ఇంజినీరింగు కాలేజీలు స్థాపించాము. ఇంజనీర్లు తయారౌతున్నారు. ఇగిరేషను ప్రాజెక్టులకు కావలసిన సాధన సామగ్రి దొరకడంలేదు. ఎంత కష్టపడి అయినా సేకరించి, ప్రణాళికలు తయారుగు చేయించి 30 కోట్ల రూపాయలు కర్చు పెట్టి ఇరిగేషన్ స్కీములు అమలు జరుపుతున్నాము.

కాంగ్రెసు అధికారంలోకివస్తే 5 సంవత్సరములలో మా ప్రణాళికలను అమలు జరుపుతాము. యే సమస్యలు ఎలాఉన్నా హిందూ ముహమ్మదీయ సఖ్యత అవసరం. కులమతి తత్వాలు నశించాలి. అందుకు బలీయమైన ప్రభుత్వం అవసరం. కాంగ్రెసు ప్రభుత్వమే బలీయమైనది.

గతిం అంతా మరచిపోయి మమ్మల్ని ఎన్నుకోండి, అని యే పార్టీ ప్రచారం చేసికున్నా ప్రజలు మోసపోయేటంతి నర్రివాళ్లూకాదు మీకు కులమతి తత్వాలు చెలరేగకుండా, అల్లకల్లోలం జరగకుండా ఉండాలంటే మీవోటు కాంగ్రెసుకే యివ్వండి. అల్లకల్లోలం జరగాలంటే యితర పార్టీలకు వోటివ్వండి." అని గోపాలరెడ్డిగారన్నారు.

సమావేశ ప్రారంభముంగు సోషలిస్టుపార్టీ కొన్ని ప్రశ్నలు అడ్డు వేయించి శ్రీ గోపాల రెడ్డిగారికి యిచ్చారు.

సమావేశానంతరం మంత్రిగారు శ్రీ కె. బాలనారాయణరెడ్డి ఎం ఎల్. ఎ గారింట్లో విందారగించి మద్రాసు బ్రిల్లారు.

శ్రీ గోపాలరెడ్డిగారు ఊరిలోకి రాగానే కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యాన ఆకలియాత్ర నడిపారు. (స్వ వి.)

శాసనసభలో మద్రాసు ఆంధ్రుల ప్రాతినిధ్యం

సంజీవరెడ్డిగారి వివరణ

మద్రాసు, నవంబర్ 10: మదరాసు నగరానికి అభ్యర్థులను నిర్ణయించడంలో ఆంధ్ర, తమిళ తెలుగుయ్యం లేకుండా అందరికీ ప్రాతినిధ్యం ఉండేటట్టు కేంద్ర కాంగ్రెస్ ఎన్నికల సంఘం వారు గుంటూరు నరసింహారావు గారిని ఇవ్వడం సభ్యులుగా ఉండే నియోజకవర్గంలోనే అభ్యర్థిగా ఉంచారు. డా॥ యం. కృష్ణరావుగారు నిన్న మొన్న టిదాకా ఆంధ్ర కాంగ్రెస్ సభ్యులుగా ఉండి, ఆంధ్ర కాంగ్రెస్ వ్యవహారాల్లో హెచ్చు శ్రద్ధను కనుపరచిన కర్నాటకులు. అల్లా పిచ్చైగారు జాతీయ ముస్లింగా ప్రసిద్ధి గాంచిన వారు. కత్తె వంకట స్వామి నాయుడుగారు తమిళ కాంగ్రెస్ లో ఉంటూన్నా మదరాస్ నగరంలో పాదుకు పోయిన తెనుగుకుటుంబానికి చెందినవారు. డా॥ సంతోషంగారు క్రైస్తవులు కామేశ్వరమ్మగారు కాన్సిలుకు దరఖాస్తుచేసినందున అసెంబ్లీకి అభ్యర్థిగా ఉండేవిషయం ఆలోచించి కాన్సిలు అభ్యర్థుల నిర్ణయము జరిగేటప్పుడు ఆలోచించవచ్చునను కొన్నాము. భాషా మత విభేదాలతో నియామకం చేయకపోయినా, ముఖ్యమైన భాషలకు, మతాలకు ప్రాతినిధ్యం వచ్చేటట్టు కాంగ్రెస్ సంఘంవారు చూశారు. తెనుగు మాట్లాడేవారు, తెనుగువారు అని చెప్పదగినవారు నరసింహారావు, డా॥ కృష్ణరావు, వెంకట స్వామి నాయుడుగారలు ఉన్నారు. అందువల్ల మదరాసు ఆంధ్రులకు తగు ప్రాతినిధ్యం లేదని అనలేము. అని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవరెడ్డిగారు తెలియజేస్తున్నారు."

రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థిత్వ దరఖాస్తులకు గడువు

మద్రాసు, నవంబరు 8:

రిపబ్లికన్‌పార్టీ అధ్యక్షులు శ్రీ హెచ్. డి. రాజాగారు ఇలా వ్రాస్తున్నారు:

యూనియన్ ప్రజాప్రతినిధులసభకు, రాష్ట్రశాసనసభకు రిపబ్లికన్‌పార్టీ నిలబెట్టు అభ్యర్థుల నికర జాబితా ఈ నెల 14 వ తేదీన ప్రకటింపబడుతుంది కనుక మాపార్టీ టికెట్టు సేకరింపగోరేవారు ఆ తేదీలోపున తమ దరఖాస్తులను అధ్యక్షునికి, నం 9, బ్రాడ్వే, మదరాసు 1 కి పంపగోరెదను.

మరి 5 రాష్ట్రాలఎన్నికలకు కేంద్ర ఉత్తరువు

న్యూఢిల్లీ, నవంబర్ 10. పశ్చిమ బెంగాల్, మధ్యభారత్, మైసూర్, ఉత్తరప్రదేశ్, పాటియాలా-తూర్పు పంజాబ్ సమూహ్యాలలో ప్రజాప్రతినిధి సభకు ఎన్నికల తేదీలను నిర్ణయిస్తూ భారతప్రభుత్వం నేడు ప్రకటించింది. ఆయారాష్ట్రాల పరిపాలకులు శాసన సభల ఎన్నికలపై ఇటువంటి ప్రకటనలనే చేయవలసి ఉన్నది.

ఈ రాష్ట్రాలు ఫిబ్రవరి 6వ తేదీలోపుగా ప్రజా ప్రతినిధి సభకు ఎన్నికలను పూర్తి చేయవలెనని భారతి రిపబ్లిక్ అధ్యక్షుడు ఆదేశించారు.

నామినేషన్లకు తుదిగడువు- పశ్చిమ బెంగాల్ నవంబర్ 19, మధ్య భారత్ నవంబర్ 20; మైసూరు నవంబర్ 21; ఉత్తర ప్రదేశ్, పాటియాలా-తూర్పు పంజాబ్‌లు నవంబర్ 25. న్యూఢిల్లీనగడువు—పశ్చిమ బెంగాల్ నవంబర్ 21 (కలకత్తా సైరుతి, కలకత్తా ఆగ్నేయం శాంతిపూర్‌లకు నవంబర్ 26) మధ్య భారత్, మైసూరులకు నవంబర్ 23, ఉత్తర ప్రదేశ్ నవంబర్ 27, పాటియాలా-తూర్పు పంజాబ్ డిసెంబర్ 1.

ఉపసంహరణ గడువు-పశ్చిమ బెంగాల్ నవంబర్ 24 (శాంతిపూర్, సైబుతి, ఆగ్నేయ కలకత్తాలకు నవంబర్ 29) మధ్య భారత్, మైసూరులు నవంబర్ 26; ఉత్తర ప్రదేశ్ నవంబర్ 30; పాటియాలా - తూర్పు పంజాబ్ డిసెంబర్ 4

ఈ రాష్ట్రాలతో కలిసి ఇప్పటికి మొత్తం 13 రాష్ట్రాల ఎన్నికల విషయమై రిపబ్లిక్ అధ్యక్షుడు నిర్దేశించి ఉన్నారు.

కవున్సిల్ ఓటర్ల జాబితాల వెల్లడి

మదరాసు, నవంబరు 10 చీఫ్ ఎలెక్టరల్ ఆఫీసరు శ్రీ యస్ వెంకటేశ్వరన్ ఈవిధంగా తెలుపుతున్నారు:

కవున్సిల్ ఎన్నికలకు సంబంధించిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు, స్థానికసంస్థల ఓటర్ల జాబితాలు ఓటర్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు వద్ద సేకరించి తాలూకాకు సంబంధించిన జాబితా ఆ తాలూకా ఆఫీసులోనూ, సబ్ తాలూకా ఆఫీసులోనూ ప్రతిన్యూనిసిపల్ ఆఫీసులోనూ ప్రకటించుటయేగాక స్థానిక ఉన్నత న్యాయస్థానాలకార్యాలయాలలో కూడా వల్లడించెదరు. మదరాసునగరంలో ఓటర్ల జాబితాలు ప్రతిడివిజన్‌లోనూ ప్రకటించిఎక్కడ ఎప్పుడు ప్రకటిస్తారో పత్రికలలో వెలడిస్తారు. ఫోర్టువిరియా జాబితా సెక్రటేరియట్‌లో వెల్లడిస్తారు.

నామినేషన్లకు మొదట టోకీ చేసిన సోషలిస్టు

హైదరాబాదు, నవంబరు 9: సంస్థాన శాసనసభకు నామినేషన్ దాఖలు చేసిన మొట్ట మొదటి సోషలిస్టు అభ్యర్థి గోపిని గంగారెడ్డిగారు నిర్మల్ నియోజక వర్గంనుంచి శాసన సభకు ఆయన పోటీ చేస్తాడు. నామినేషన్ దాఖలు చేసింది నిన్న.

ఒరిస్సా నామినేషన్లు

బరంపూర్, నవంబరు 8. ఉత్తర గంజాం నియోజకవర్గం నుంచి, ప్రజాప్రతినిధి సభకు ఉత్కళ ప్రదేశ కాంగ్రెసు సంఘాధ్యక్షుడు విశ్వనాథదాస్ భద్రిపురం రిటర్నింగు ఆఫీసరు వద్ద యివాళ నామినేషన్ దాఖలు చేశారు. ఈ నియోజకవర్గం నుంచే ఉపాదరణ పట్నాయిక్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. దక్షిణ గంజాం నియోజకవర్గమంచి, దాతారాం పరాహ నరసింగరావు గారు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలుచేశారు. ఈ యిద్దరు కాంగ్రెసు టిక్కెట్టును నిరాకరించినవారు. (స్వ వి.)

ఒరిస్సా రాష్ట్ర శాసన సభకు నామినేషన్ దాఖలుచేయడానికి ఇవాళే ఆఖరిరోజు. ఈదిన వరకు, బరంపురం రిటర్నింగ్ ఆఫీసర్ డి నూరి (సబ్ కలెక్టర్) గారి యెదుట నామినేషన్లు దాఖలుచేశారు

బరంపురం నియోజకవర్గం: జనరల్ కాంగ్రెస్: గాదె వారాయణమూర్తి, కమ్యూనిస్టు విజయచంద్రదాస్ సోషలిస్టు. కాశీనాథపతి స్వతంత్రులు: రామచంద్రమిశ్రో, సాహు హాసుదేవ పాత్రో.

మెడ్యూల్డు కాంగ్రెస్ మోహన్ నాయక్, కమ్యూనిస్టు బొడ్డాడ అప్పలస్వామి, సోషలిస్టు: కుర్పు చంద్రదాస్ స్వతంత్రి. దండపాణి దాస్ భద్రిపూర్ నియోజకవర్గం: ఒక స్థానం కాంగ్రెస్: లాలామోహనపట్నాయక్ (ఒరిస్సా శాసనసభ స్పీకర్) ఫార్వర్డ్‌బ్లాక్ దివాకర్ పట్నాయక్ స్వతంత్రులు కృపాసింగ్ పండా, సింగిరి అప్పన్న, భువనేశ్వర్ పాండి.

పర్లాకిమిడి (జనరల్) కాంగ్రెసు నారాయణపాత్రో, ఫార్వర్డ్ బ్లాక్: బలరామపండా, సోషలిస్టు పి. భాగీశ్వరనాయుడు స్వతంత్రులు: అనంతత్రిపాది, డా బలభద్రమిశ్రో పాకనాటినారాయణరావు, డికంతి రావు పట్నాయకు డా కె. రంగరావు రాడికల్ డెమోక్రాట్: ఎ. ధర్మారావు కమ్యూనిస్టు జగన్నాథమిశ్రో షెడ్యూల్డ్ జాతుల స్థానం: కాంగ్రెసు అభ్యర్థి దాబొదర్ భూతు నామినేషన్ దాఖలు చేయలేదు. స్వతంత్ర అభ్యర్థులు అప్పన్నదొర, చిన్నాపరాయ్, బాలాజీ పట్టమండలో నామినేషను దాఖలుచేశారు షెడ్యూల్డు జాతుల ఏకసభ్య నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థులు పట్టు మల్లికో, బుంజానికొర్రి నామినేషనులు దాఖలు చేశారు. వీరిలో మొదటివారు కాంగ్రెసు అభ్యర్థి, ఇప్పుడు కాంగ్రెసేతర అభ్యర్థినని ప్రకటించాడు. స్వ. వి.

ఉత్కళ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ పదవి

కటక్, నవంబరు 8: ఉత్కళ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ పదవికోసం ముగ్గురితో యేర్పడే పానెల్‌కు, మాజీ ప్రధాన న్యాయమూర్తి బి. కె. రాయ్ విద్యామంత్రి పండిట్ లింగరాజ మిశ్రాగారలు నామినేషన్‌లు దాఖలు చేశారు.

ప్రొ॥ఛాన్సలర్ మాలేకృష్ణమెహతాబ్ నామినేషన్లను నిరాకరించారు. పంతికం లేనందుల రాయ్‌నామినేషన్ నూ, ఇప్పుడే ప్రభుత్వోద్యోగిగా ఉన్నందువల్ల మంత్రి మిశ్రా నామినేషన్ నిరాకరించబడినవి. ఇప్పుడు కాంగ్రెసు అభ్యర్థి లోకనాథ మిశ్రా యీనలుగురు ఈ పానెలును ఎన్నుకొనేందుకు డిసెంబర్ 12 వ ఇరుసుతుంది.

మరికొందరు స్వతంత్ర అభ్యర్థులు

గుడివాడ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా మద్రాసు శాసన సభ ఎన్నికలకు పోటీచేయ దలచానని ఆదుసుమిల్లి గోపాలకృష్ణయ్యచౌదరి (ఎం ఎల్. సి) గారు, మా సకివాడ విలేకరితో అన్నారు అప్పుడే ఎన్నికల సన్నాహము ప్రచారము ప్రారంభించినట్లు గూడా వారు చెప్పారు.

పెంజమూరి శ్రీనివాసాచారి (గుంటూరు అడ్వొకేటు) గారు, తాము రిజర్వ్డ్ గ్రామ్యులేట్ల నియోజకవర్గం నుంచి మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలుకు పోటీ చేయదలచినట్లు గూడా వారు చెప్పారు. (స్వ వి.)

ఒరిస్సా రాష్ట్ర శాసన సభకు నామినేషన్ దాఖలుచేయడానికి ఇవాళే ఆఖరిరోజు. ఈదిన వరకు, బరంపురం రిటర్నింగ్ ఆఫీసర్ డి నూరి (సబ్ కలెక్టర్) గారి యెదుట నామినేషన్లు దాఖలుచేశారు

బరంపురం నియోజకవర్గం: జనరల్ కాంగ్రెస్: గాదె వారాయణమూర్తి, కమ్యూనిస్టు విజయచంద్రదాస్ సోషలిస్టు. కాశీనాథపతి స్వతంత్రులు: రామచంద్రమిశ్రో, సాహు హాసుదేవ పాత్రో.

మెడ్యూల్డు కాంగ్రెస్ మోహన్ నాయక్, కమ్యూనిస్టు బొడ్డాడ అప్పలస్వామి, సోషలిస్టు: కుర్పు చంద్రదాస్ స్వతంత్రి. దండపాణి దాస్ భద్రిపూర్ నియోజకవర్గం: ఒక స్థానం కాంగ్రెస్: లాలామోహనపట్నాయక్ (ఒరిస్సా శాసనసభ స్పీకర్) ఫార్వర్డ్‌బ్లాక్ దివాకర్ పట్నాయక్ స్వతంత్రులు కృపాసింగ్ పండా, సింగి